
ప్రజాశక్తి
విజయనగరం
బుధవారం
జనవరి 3
2018
పేజీలు 12



ఇంటి డాబాపై ఎక్కి సిగ్నల్స్ వెతుకుతున్న సేల్స్‌మేన్

సంక్రాంతి సందర్భంగా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయనున్న చంద్రన్న కానుకల కోసం గిరిజనులు రోజుల తరబడి డిపోల చుట్టూ తిరుగుతున్నారు. ఎప్పుడిస్తారా అని పడిగాపులు కాస్తున్నారు. సిగ్నల్స్ లేక బయో మెట్రిక్ మిషన్లు పని చేయకపోవడంతో నిరాశతో వెను తిరుగుతున్నారు. చంద్రన్న కానుకలతో పాటు రేషన్ సరుకులు అందించాల్సిన సేల్స్ మేన్‌లు సమయానికి డిపోలకు రావడం లేదు. దీంతో గిరిజనులు డిపోల ముందు పస్తులతో కాపలా కాస్తున్నారు.

చంద్రన్న కానుకల కోసం పడిగాపులు

సిగ్నల్స్ లేక అవస్థలు • రోజుల తరబడి తిరుగుతున్న గిరిజనులు

ప్రజాశక్తి-కురుపాం

గుమ్మలోని నిత్యావసర సరుకుల డిపో పరిధిలో 600 మంది లబ్ధిదారులు ఉన్నారు. మంగళవారం సంక్రాంతి సరుకులు ఇస్తామని సోమవారం డిపో పరిధిలోని గ్రామాల్లో దండోరా వేయించారు. దీంతో వందలాది మంది లబ్ధిదారులు చంద్రన్న కానుల కోసం డిపోల

మిగతా 4లో



సుక్కుగాడి గూడ వద్ద సరుకుల కోసం వేచి ఉన్న గిరిజనులు

తొలిరోజే నిలదీతలు



పార్వతీపురంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను నిలదీస్తున్న ప్రజలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జన్మభూమి కార్యక్రమం ప్రారంభమైన తొలిరోజే ప్రజాప్రతినిధులు, అధికారులు నిలదీతకు గురయ్యారు. 'మా సమస్యలు పరిష్కరించే చిత్తశుద్ధి లేనప్పుడు ఇటువంటి సభలు, సమావేశాలు దేనికి' అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛను రాకపోవడం పట్ల పలువురు వృద్ధులు శాపనార్థాలు పెట్టారు. ఇటువంటి పరిణామాలతో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, తెలుగు తమ్ముళ్లు పలుచోట్ల వాక్కైయ్యారు. మరికొన్నిచోట్ల తెలుగు తమ్ముళ్ల హర్షధ్వానాలతో కుషీకుషీగా జరిగాయి. జన్మభూమి - మావూరు కార్యక్రమం జిల్లా

కిల్తంపాలెంలో వాగ్యుద్ధం
'జన్మభూమి'లో అవాక్కైన 'తెలుగు తమ్ముళ్లు'

వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైన విషయం విధితమే. ఎస్.కోట మండలం కిల్తంపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జన్మభూమి సభలో అదే పంచాయతీ పరిధిలోని రాయిపాలెం, భర్తాపురం వాసులు ఎంపిపి మన్మథరావు, ఎంపిడిఒ రెడ్డి వెంకన్నలను నిలదీశారు. బెల్లంగానుగ కోసం విద్యుత్ కనెక్షన్ కోరితే ఏళ్ల తరబడి ఎందుకు తిప్పుతున్నారని పలువురు రైతులు నిలదీశారు. పర్మినెంట్ సర్వీస్ ఇవ్వకుండా సీజన్‌వారీగా తాత్కాలిక ప్రాతిపదికన ఇవ్వడంతో బిల్లులు ఎక్కువ మొత్తంలో వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోని అధికారులు, ప్రతిప్రతినిధులు ఇప్పుడు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. గ్రామ కంఠంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏళ్ల తరబడి కోరుతున్నా ఎందుకు ఇవ్వడం లేదని రాయివానిపాలెం వాసులు ఎంపిడిఒ, ఎంపిపి ప్రశ్నించారు. 'అదే స్థలాన్ని పెత్తందారులు ఆక్రమించుకున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదు.' అంటూ గ్రామస్తుల నిలదీతకు అధికారులు బిత్తరపోయారు. విద్యుత్ కనెక్షన్ల విషయమై చర్చ జరుగుతుండగా ప్రజలు, అధికార యంత్రాంగం మధ్య తీవ్ర స్థాయిలో వాగ్యుద్ధం చోటుచేసుకుంది. అదరహో అన్నట్టుగా నిర్వహిద్దా

మిగతా 4లో



సభలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, కలెక్టర్, జెడ్‌పి చైర్‌పర్సన్

సంక్షేమానికి ప్రాధాన్యత

- ఉగాది నుంచి కొత్త పింఛన్లు
- వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత
- 'జన్మభూమి' సభలో రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు
- స్కాలర్‌షిప్‌లు, పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ

4 లో



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

3 లో

మద్యం మత్తులో గొడవ
ఒకరు మృతి

'సురేష్' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



సురేష్ పాఠశాల వద్ద బైఠాయించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ఆందోళన
- రెండో రోజూ కొనసాగిన కంటి పరీక్షలు
- ప్రమాదమేమీ లేదని తేల్చిన కంటి వైద్యులు
- పాఠశాలకు రెండు రోజులు సెలవు ప్రకటించిన యాజమాన్యం
- బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ పరిశీలన

ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్

విద్యార్థుల కంటి చూపు సమస్యకు కారణమైన పట్టణంలోని సురేష్ స్కూలు యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన మంగళవారం పాఠశాల గేటువద్ద విద్యార్థులు ఆందోళన చేపట్టారు. నూతన సంవత్సర వేడుకల్లో ఏర్పాటు చేసిన డిజె లైటింగ్‌తో కంటి సమస్యకు గురైన విద్యార్థులకు రెండోరోజు కూడా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఇంకా విద్యార్థుల కంటిచూపు మెరుగు కాకపోవడంతో రెండు రోజులు విశ్రాంతి అవసరమని వైద్యులు తెలిపారు. దీంతో యాజమాన్యం రెండు రోజులు పాఠశాలకు సెలవు ప్రకటించింది. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు యాళ్ల వివేక్, ఏరియా అసుపత్రి వైద్యులు రాజీవ్ విధ్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం నేత్రవైద్యుడు వివేక్ మాట్లాడుతూ అధికలైటింగ్‌తో పాటు రాత్రంతా మంచులో ఉండడం వలన విద్యార్థుల కళ్లకు అధిక వత్తిడి కలిగి కంటి సమస్యలు తలెత్తాయని, సకాలంలో చుక్కల మందు వేయడం వలన అపాయం తప్పిందని తెలిపారు. పిల్లల కళ్లకు విశ్రాంతి అవసరమని అన్నారు. పాఠశాలకు సెలవు ప్రకటించడంతో వసతిగృహంలో ఉన్న పిల్లలందరినీ తల్లిదండ్రులు తమ ఇళ్లకు తీసుకెళ్లిపోయారు. మరోవైపు పాఠశాలను బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్

మిగతా 4లో


వికలాంగ పిల్లలకు కేక్ అందజేస్తున్న సిఐ లలిత

వికలాంగులకు సేవలు ఆనందదాయకం : సిఐ

కొత్తవలస : వికలాంగులకు విద్యనందించి సేవలు చేయడం ఆనందదాయమని సిఐ బి.లలిత అన్నారు. స్థానిక అంజనేయపేట వద్ద గల చైతన్య మానసిక పాఠశాలకు సిఐ తన సిబ్బందితో కలిసి నూతన సంవత్సరం కేక్‌ను కోసి పిల్లలకు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పాఠశాల నడపడం గొప్ప విషయమన్నారు. పిల్లలకు స్వీట్లు, కేకులు పంచి పెట్టారు. పాఠశాలకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు ఎస్ఐ నీలకంఠం, హెచ్‌సి రెహమాన్, సిబ్బంది, పాఠశాల డైరెక్టర్ సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి 'జన్మభూమి' వివరాలు

శృంగవరపుకోట : ఎస్.కోట, వేపాడ, జామి మండలాల్లో బుధవారం జరుగు జన్మభూమి గ్రామసభ వివరాలా ఉన్నాయి. ఎస్.కోట మండలంలోని శివరామరాజుపేట, వినాయకపల్లి, సీతారాంపురంలోనూ, వేపాడ మండలంలోని కరకవలస, జాకేరు, సోంపురం, అరిగిపాలెంలోనూ, జామి మండలంలోని లొట్లపల్లి, రామయ్యపాలెం, అలమండ, సిరికిపాలెంలో ఈ సభలో జరుగుతాయి.

చంద్రన్న బీమా పంపిణీ

మెరకముడిదాం : మండలంలోని గొల్లలవలసలో మంగళవారం చంద్రన్న బీమాను ఎంపిడిఒ ఎ.త్రినాథరావు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వరలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో నామినీకి తక్షణ సహాయంగా రూ.5 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న చంద్రన్న బీమా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఉదయ్‌కుమార్, మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాలి

శృంగవరపుకోట : మండలంలోని చెరువు, గెడ్డలు, ప్రభుత్వ భూములు, అన్యాక్రాంతమవుతున్నాయని, వాటికి రక్షణ కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దిల రమణ కోరారు. ఈ మేరకు మంగళవారం గాయత్రి గుడికి వెనుకనున్న అవురుబంద చెరువును ఆనుకొని ఉన్న ప్రభుత్వ పోరంబోకు స్థలంలో పాకలు వేసుకొని ఉన్న పది గిరిజన కుటుంబాలతో కలిసి తహశీల్దార్ అరుణకుమారికి వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చెరువుగా 22/ఎ రికార్డులో చూపిన సర్వే నెంబరు 587లో ఏడెకరాల 72సెంట్లు అవురు బందను కొంతమంది రియల్టర్లు కబ్జా చేయాలని ప్రయత్నించారని తెలిపారు. అప్పటి తహశీల్దార్ అడ్డుకొని వారిపై కేసులు నమోదు చేశారన్నారు. అది ప్రభుత్వ భూమిగా అధికారులు చెప్పగా, నేడు అదే భూమిని ప్రైవేట్‌దని వ్యాపారులు చెబుతున్నారన్నారు. తహశీల్దార్ స్పందించి ఆ భూములను పరిశీలించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. ఇదే భూమిలో 40ఏళ్లగా జీవనం సాగిస్తున్న ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని, వారికి 40సెంటు భూమికి పట్టాలు ఇవ్వాలని కోరారు. వినతిని అందజేసిన వారిలో ఆర్.కృష్ణ, ఎస్.బుద్ధరాం, ఆర్.రాజు, ఎస్.అనిత, బి.శాంతి, ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిని అందజేస్తున్న సిపిఎం నాయకులు

రేషన్ కార్డులపై నిలదీత

ప్రజాశక్తి - కొమరాడ

కొత్తగా మంజూరైన రేషన్ కార్డులివ్వకపోవడంతో దరఖాస్తుదారులు అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు ఏదో సాకు చెప్పి తప్పించుకున్న సంఘటన మండలంలోని శివినిలో మంగళవారం జరిగిన జన్మభూమిసభలో చోటు చేసుకుంది. ఎంపిడిఒ బి.రామారావు ఆధ్వర్యాన సర్పంచ్ పి.కుమారి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పార్వతీపురం ఐటిడిఎ పిఒ లక్ష్మీశ హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో రేషన్‌కార్డులు, పింఛన్లపై అధికారులను గ్రామస్తులు నిలదీశారు. పింఛన్లు, రేషన్‌కార్డులివ్వకపోవడంతో సభను గ్రామస్తులు వెళ్లిపోయారు. అనంతరం కొమరాడ పోలీసు స్టేషన్ పరిధిలోని వృద్ధమిత్ర ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్ కొండలరావు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం విక్రంపురంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమన్ని నిర్వహించారు. అలాగే తహశీల్దార్ రాజకుమారి బృందం మండలంలోని గుణానపురం, పరుశరాంపురంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమన్ని నిర్వహించారు. గుణానుపురంలో జరిగిన సభకు ప్రజలు తక్కువ మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సుదర్శన్‌దొర, నోడల్ అధికారి సత్యనారాయణ, ఎంపిపి ప్రియాంక, జెడ్‌పిటిసి సభ్యులు పావని, టిడిపి మండల కన్వీనర్ జి.సుదర్శనరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగంలేని జన్మభూమి ఎందుకు : సిపిఎం

ప్రజలకు ఉపయోగంలేని జన్మభూమి ఎందుకని సిపిఎం నాయకులు కె.సాంబమూర్తి అధికారులను ప్రశ్నించారు. మంగళవారం కొమరాడ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

గత జన్మభూమిలో పెట్టుకున్న దరఖాస్తులను ఇప్పటికీ పరిష్కరించకపోగా, మళ్లీ ఏ ముఖం పెట్టుకొని సభలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు.

జియ్యమ్మవలస : మండలంలోని పెదమేరంగి, కన్నపుదొరవలస పంచాయతీల్లో తహశీల్దార్ కెవిఎస్


గుమ్మలక్ష్మీపురం:సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శత్రుచర్ల

భాస్కరరావు ఆధ్వర్యాన జన్మభూమి గ్రామసభ జరిగింది. రేషన్‌కార్డులు, ఇళ్లు, పింఛన్లపై అధిక మొత్తంలో వినతులు అందాయి. పెదమేరంగి నుంచి 167 దరఖాస్తులు రాగా, కెపిడివలసలో 79 దరఖాస్తులు వచ్చాయి. పెదమేరంగిలో జరిగిన సభలో మండల ప్రత్యేకాధికారి సాల్మన్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే విటి జనార్దన్‌థాట్రాజ్ పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కెపిడి వలసలో ఎంపిపి దత్తి కామేశ్వరి పాల్గొన్నారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకు ఇళ్లు, పింఛన్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

పార్వతీపురంరూరల్ : ప్రభుత్వం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం వల్ల స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. మండలంలోని అడ్డాపుశీల, గోపాలపురం పంచాయతీల్లో ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులతో కలిసి జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గాయత్రిదేవి, ఎపిడి కిరణ్‌కుమార్, ఎంపిడిఒ కె.కృష్ణారావు, తహశీల్దార్ అజరుఫీజాన్, ఎంపిపి హరిప్రియాథాట్రాజ్, జెడ్‌పిటిసి సభ్యులు జి.గౌరీశ్వరి, సర్పంచ్‌లు బంటుదాసు, పెంట చిన్నమ్మలు, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : ప్రభుత్వం చేపట్టి జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ శత్రుచర్ల


కొమరాడ : వృద్ధులకు దుస్తులు అందజేస్తున్న పిఒ

విజయరామరాజు కోరారు. మండలంలోని పి.ఆమిటి, మండ పంచాయతీల్లో తహశీల్దార్ ఎన్‌వి రమణ ఆధ్వర్యాన జన్మభూమి సభ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొనేందుకు తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. అనంతరం ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.సుదర్శనదొర, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ థాట్రాజ్, ఎంపిపి తాడంగి సాయమ్మ, జెడ్పీటిసి సభ్యులు అలజంగి భాస్కరరావు పాల్గొన్నారు.

గంట్యాడ : మండలంలోని నీతావతి, రామవరం, రావివలస, జగ్గాపురంలో జన్మభూమి గ్రామసభలు మండల ప్రత్యేకాధికారి బి.రాజగోపాల్ ఆధ్వర్యాన జరిగాయి. ఈ సభల్లో ఆయన మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలకు వచ్చి సమస్యలను తెలుపుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. జగ్గాపురంలో జరిగిన సభలో సర్పంచి కె.భాస్కరనాయుడు మాట్లాడుతూ ఆధార్‌కార్డుల్లో వయస్సు తప్పుపడడం వల్ల అనేక మంది వృద్ధాప్య పింఛన్లకు అనర్హులవుతున్నారని, దీన్ని గమనించాలని అధికారులను కోరారు. అలాగే నరవ నుంచి ఒంపల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా పాడైపోయిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్నబీమా చెక్కు, జాబ్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నీలకంఠరావు, ఎంపిడిఒ రమణమూర్తి, జెడ్పీటిసి సభ్యులు కె.రమేష్‌నాయుడు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.


టార్పాలిన్లను అందజేస్తున్న అధికారులు

పేదల బాగుతోనే సమాజం అభివృద్ధి


వికలాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న సుబ్బారావు

ప్రజాశక్తి - విజయనగరం

నిరుపేదలు, వికలాంగుల బతుకు బాగుపడిననాడే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రముఖ సామాజిక సేవాకర్త కుసుమంచి సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మయూరి జంక్షన్ సంతోషిమాత గుడి దగ్గర కుసుమంచి ఫౌండేషన్ ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనాథ పిల్లలకు దుస్తులు, వికలాంగునికి వీల్‌ఛైర్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద దివ్యాంగులకు, పేద విద్యార్థులకు ధనిక, ఉన్నత ఉద్యోగులకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేయాలని ఆయన పిలుపునిచ్చారు. అందరి మనస్సు సేవాతత్పరత, దానగుణం కలిగినప్పుడే సామాజాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని ఆయన వివరించారు. అనంతరంపబ్లిక్ ప్రాసిక్యూటర్ జానకిరామ్‌ను సన్మానించారు. సదస్సులో ఆర్ఎస్ఎస్ మధుకర్‌జీ, రమేష్ జోషి, పి.సంతోష్, బూసర్ల రమణారావు, ఫౌండేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుసుమంచి సుబ్బారావు గారికి సన్మానం

ఈ కార్యక్రమంలో కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ తోష్నీవాలా వాకర్స్ క్లబ్ సభ్యులు పప్పు విశ్వనాధం, మొనంగి త్రినాథ్, జి. ప్రకాష్ కుసుమంచి సుబ్బారావును సన్మానించారు.

ఎట్టకేలకు బస్సు సౌకర్యం

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

పార్వతీపురం నుంచి మండలంలోని ఏజెన్సీ గ్రామమైన మూలిగూడకు అధికారులు ఎట్టకేలకు బస్సు సర్వీసును పునరుద్దరించారు. దీంతో గ్రామస్తులు, విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసి, ఇతరశాఖల అధికారులకు విన్నవించిన సంగతి విదితమే.


మూలిగూడకు వేసిన బస్సు సర్వీసు

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ విజయనగరం బ్రాంచ్ ఇచ్చిన భోగట్టా మేరకు నా క్లయింటు (బ్యాంకు)లో విజయనగరం జిల్లా విజయనగరం సబురి, విజయనగరం టౌన్ కొత్తఅగ్రహారం డోర్‌నెం : 4-3-8/6 కా॥లు రెడ్డి లేటు వెంకటరావు గారి కుమారులు (1) రెడ్డి సంతోష్‌కుమార్, (2) రెడ్డి గోవింద, (3) రెడ్డి హరి అను వారు లోను కొరకు దరఖాస్తు చేసినారు. కాని వారి ఒరిజినల్ డాక్యుమెంటు గొట్లాం గ్రామం ఆర్.కె.టౌన్‌షిప్ సమీపంలో పోయినది. కావున సదరు ముగ్గురు వ్యక్తులు రూరల్ పోలీస్‌స్టేషన్ విజయనగరం వారికి ఫిర్యాదు చేయగా సదరు పోలీసు వారు సదరు ఒరిజినల్ డాక్యుమెంటు దొరకలేదని సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. నా క్లయింటు సదరు వ్యక్తులకు నిబంధనలకు లోబడి లోను మంజూరు చేయదల చినారు. కావున ఈ దినం లగాయితే 7 రోజులలో పై ఒరిజినల్ డాక్యుమెంటు విషయంలో గాని లోను మంజూరు విషయంలోగాని ఎటువంటి అభ్యంతరము లు ఉన్ననూ మాకు తెలియజేయవలసినది గా కోరుచున్నాను.

షెడ్యూలు : విజయనగరం జిల్లా, విజయనగరం వెస్ట్ సబురి యిలాకా,విజయనగరం మండలం గాజులరేగ గ్రామ పంచాయితీలో (విజయనగరం మున్సిపాల్టీలో) చేరిన గాజులరేగ గ్రామంలో యున్నటువంటిన్నీ సర్వే నెంబరు 64/1రు భాగమునకు చెందినటువంటి ముత్యమాంబనగర్ లే అవుట్‌లో ఫ్లాట్ నెం 9ఎ ఖాళీ స్థలమునకు కొలతలు :

తూ॥ప॥లకు ఉత్తరదిశ : 15 అ॥లు (4.57 మీ॥)
దక్షిణదిశ : 15 అ॥లు (4.57 మీ॥)
ఉ॥ద॥లకు తూర్పుదిశ : 60 అ॥లు (18.30 మీ॥)
పశ్చిమదిశ : 60 అ॥లు (18.30 మీ॥)
విస్తీర్ణం : 100 చ॥గ॥లు
హద్దులు: తూ ॥ ప్లాట్‌నెం.9రు ద॥ లే అవుట్‌రోడ్డు
ప॥ యితరుల స్థలం ఉ॥ ప్లాట్‌నెం. 8ఎ

ఇట్లు
కె.ఫల్గుణరావు, (న్యాయవాది)
ఎలుగుబంటివారి వీధి, విజయనగరం

పలుచోట్ల 'జన్మభూమి' సభలు


పూసపాటిరేగలో సంక్రాంతి చంద్రన్న సరుకులను అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పూసపాటిరేగ

ప్రజా శ్రేయస్సు కోసమే జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని కనిమెల్ల, కందివలస, కనిమెట్ట, అల్లాడపాలెంల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిమెల్లలో జరిగిన సభకు ఎమ్మెల్యే హాజరయ్యారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డులు, కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. చంద్రన్న బీమా పేదలకు ఎంతో వరంగా మారిందన్నారు. గతంలో కుటుంబ పెద్ద మృత్యువాత పడితే ఆ కుటుంబ పరిస్థితి చిన్నాభిన్నమైయ్యేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేకుండా చంద్రన్న బీమా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మహంతి చిన్నంనాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు ఆకిరి ప్రసాదరావు, సిహెచ్‌సి చైర్మన్ పి.తమ్మునాయుడు, ఇన్‌చార్జి తహసీల్దార్ గిరిధర్, ఎంపిడిఒ ఎమ్ఎల్ నారాయణరావు, ఆర్ఐ రవికుమార్, ఎపిడి ఇందిర రమణి, ఎఒ శ్రీనివాస్, హౌసింగ్ ఎఇ మురళీమోహన్, జెఇ శ్రీనివాసరావు, నాయకులు ముత్యాల వెంకటరమణ, గోవింద తదితరులు పాల్గొన్నారు.

గరివిడి : ప్రజల అవసరాలను తీర్చడమే ఐదో విడత జన్మభూమి ముఖ్య లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి పి.రమేష్, ఎంపిపి పి.సింహాచలం తెలిపారు. మంగళవారం మండలంలోని చుక్కవలసలో ప్రారంభమైన జన్మభూమి సభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా జన్మభూమి కమిటీల ద్వారా మండల నాయకులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవచ్చన్నారు. జన్మభూమి సభల ద్వారా తెలుగుదేశం ప్రభుత్వ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చుకవలస ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అన్నపూర్ణదేవి, పైల బలరాం, అధికారులు పాల్గొన్నారు.

మెరకముడిదాం : సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపిపి తాడ్డి సన్యాసినాయుడు తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మండలంలోని భైరిపురంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని తహశీల్దార్ రమణమూర్తి ఆధ్వర్యాన నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించాలని అధికారులను వైసిపి నాయకులు పప్పల కృష్ణమూర్తి కోరారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సీతారామరాజు, జెడ్‌పిటిసి సభ్యులు రెడ్డి గోవింద తదితరులు పాల్గొన్నారు.


గరివిడిలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రమేష్



మద్యం మత్తులో గొడవ : ఒకరు మృతి

ప్రజాశక్తి-గుర్ల

విజయనగరం జిల్లా గుర్ల మండలంలోని పకీరుకిత్తలిలో సోమవారం రాత్రి కుటుంబ సభ్యుల మధ్య జరిగిన కొట్లాటలో ఒకరు మృతి చెందారు. గ్రామానికి చెందిన సబుకు రామారావు అలియాస్ ఈశ్వరరావు (35) మద్యం మత్తులో తన కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. తన అక్క నీలాద్రి ఇంటి వద్ద గొడవ చేసి, ఆ ఇంటి ముందున్న జామి చెట్టును నరికేశాడు. ఇంటి తలుపులను గునపాంతో పొడిచాడు. దీంతో అతని తల్లి చిన్నమ్మలు వీధిలోకి వచ్చి కుమారుడు, కుమార్తె మధ్య జరుగుతున్న గొడవను విడిపించాలని కోరింది. దీంతో వీధిలో ఉన్న సబుకు శ్రీను వచ్చి రామారావును నిలువరించే ప్రయత్నం చేశాడు. ఇరువురి మధ్య గొడవ పెరిగింది. ఈ కొట్లాటలో కిందపడిపోయిన రామారావు తలకు బలమైన గాయమవ్వడంతో వెంటనే అతని భార్య సింహాచలం చీపురుపల్లిలోని పిహెచ్‌సికి తరలించింది. చికిత్స అందించినప్పటికీ రామారావు మృతి చెందాడు.

కుమారుడు మృతితో తల్లి చిన్నమ్మ, భార్య సింహాచలం కన్నీరుమున్నీరయ్యారు. మద్యం మత్తులో కుమారుడికి, శ్రీనుకు మధ్య మాటామాటా పెరిగి కొట్లాటకు దారితీసిందని, ఈ ఘటనలో కుమారుడు మృతిచెందాడని తల్లి చిన్నమ్మ తెలిపింది. రామారావుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుమార్తె పైడితల్లి విజయవాడలో పదో తరగతి చదువుతుండగా, ఇద్దరు కుమారులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. రామారావు వలసవెళ్లి కుటుంబ సభ్యులను పోషిస్తున్నాడు. ఈనేపథ్యంలో మృతి చెందడంతో వారంతా రోదిస్తున్నారు.

నిందితుడిపై కేసు నమోదు

విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని శ్రీనును అదుపులోకి తీసుకున్నారు. హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. రామారావు గతంలో ఒక హత్య కేసులో ముద్దాయిగా ఉన్నాడని డిఎస్‌పి ఎవి రమణ తెలిపారు. డిఎస్‌పి ఆధ్వర్యాన సిఐ లక్ష్మణరావు, ఎస్ఐ ఎస్.రవి, ఉపేంద్రరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సును ఢీకొన్న ట్రాక్టర్

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి వచ్చిన ట్రాక్టర్ ఢీకొన్న సంఘటన మంగళవారం కురుపాం మండల కేంద్రంలో జరిగింది. కురుపాం జంక్షన్లో విశాఖ నుంచి నీలకంఠాపురం వెళ్లే ఆర్టీసి బస్సు బస్టాప్‌లో ఆగి ఉంది. అదే సమయంలో అటుగా వస్తున్న ట్రాక్టర్ బస్సును వెనుక నుంచి వచ్చి ఢీకొంది. ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

రైతుబజార్ ధరలు
(నిన్నటి రేట్లు, కిలోకు)



కూరగాయలు	ధర (రూపాయల్లో)
వంగ (తెలుపు)	32
వంగ (రవ్వ)	32
వంగ (నలుపు)	26
టమాటా దేశవాళి	12
టమాటా హైబ్రిడ్	12
బెండ	36
కాకర	25
బీర	38
క్యాబేజీ	20
పొడుగు చిక్కుడు	26
క్యారెట్	38
దొండ	26
బీట్‌రూట్	32
ఉల్లిపాయలు	38
బంగాళాదుంపలు	8
అల్లం	35
పచ్చిమిర్చి	30
వెల్లుల్లి	38
గోరుచిక్కుడు	23
మునక్కాడలు	65
కాప్సికమ్	40
కీరదోస	23
నక్కదోస	23
కంద	27
చామ	24
ఫ్రెంచ్ బీన్స్	35
పొటల్స్	50
అకాకర	50

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-నెల్లిమర్ల



విద్యార్థులను అభినందిస్తున్న మూర్తిరాజు

గుడివాడలో అంతర్ వైద్య కళాశాలల రాష్ట్రస్థాయి పోటీల్లో మహారాజ హోమియోపతి కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ పోటీల్లో నెల్లిమర్ల మహారాజ హోమియోపతి కళాశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబర్చారు. మహిళల విభాగంలో వాలీబాల్ త్రోబాల్‌లో ప్రథమ స్థానం, బాడ్మింటన్‌లో ద్వితీయ స్థానం, పురుషుల క్రికెట్‌లో ద్వితీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మిమ్స్ చైర్మన్ అల్లూరి మూర్తిరాజు, ప్రవీర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం నుంచి దూర ప్రాంతాలకు ఆర్‌టిసి సర్వీసుల టైమింగ్స్

హైదరాబాద్	:	మధ్యాహ్నం 3.15 గంటలకు.
విజయవాడ	:	ఉదయం 6.15, 6.45, 7.15, 8.30, 9.30, 10.30 గంటలకు, మధ్యాహ్నం 12.15, 12.30, 01.15 గం., 04.30, 05.15, రాత్రి 08.15, 10.30 గం., అర్ధరాత్రి 12.15 గం.
భద్రాచలం	:	ఉదయం 05.30 గంటలకు
రాజమండ్రి	:	ఉ. 6.00, 7.00, మ. 12.15, 2.00, రాత్రి 7.30.
కాకినాడ	:	ఉ. 8.15, 8.45, 9.30, 10.45, 2.30, 9.45 గం.
రావులపాలెం	:	ఉదయం 9.30 గం.
రామచంద్రాపురం	:	ఉదయం 5.00, మధ్యాహ్నం 1.00 గం.
ఒడిషా వెళ్లే బస్సుల సమాచారం		
నవరంగపూర్	:	ఉ.5.00, 6.00, 10.15 గం.
జగదల్‌పూర్	:	ఉ.7.30, మధ్యాహ్నం 12 గం.
జైపూర్	:	ఉ.8.30, 1.00, 2.30, సాయంత్రం 6.00 గం.
దమన్‌జోడి	:	ఉ.9.15, మధ్యాహ్నం 3.15 గం.

సంతృప్తికరంగా విద్యార్థుల సామర్థ్యం

ప్రజాశక్తి - పూసపాటిరేగ

విద్యార్థుల సామర్థ్యం సంతృప్తికరంగా ఉందని అకాడమిక్ ప్యానల్ ఇన్‌స్పెక్షన్ టీమ్ లీడర్ వై.సత్యన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు, శానిటేషన్‌ను పరిశీలించారు. భోధనా సామర్థ్యం, అభ్యసనా సామర్థ్యంపై ఆరా తీసారు. రికార్డులను పరిశీలించారు. ఆయనతో పాటు బి. సత్యనారాయణ, ఎస్. రాజారావు బృందం సభ్యులు పరిశీలించారు. వారితో మాట్లాడి అక్కడ అందుతున్న సదుపాయాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగ్గా చదవాలని బృందం సభ్యులు సూచించారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

సంక్షేమానికి ప్రాధాన్యత

'జన్మభూమి' సభలో రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. ప్రజల జీవన విధానంలో మెరుగుదల తీసుకు రావాలనే లక్ష్యంతో ఈ జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. మంగళవారం పట్టణంలోని 21 వార్డు ధర్మపురిలో ప్రారంభమైన ఐదో విడత జన్మభూమి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్ గేదెల ఆదిబాబు వార్డులో శ్మశానానికి నిధులు మంజూరు చేయాలని, భూములు ఆన్‌లైన్ చేయాలని, తాగునీటి ఇబ్బందులు తొలగించాలని కోరారని ఆ సమస్యలన్నీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. దళిత కాలనీలో వ్యక్తిగత, సామాజిక మరుగు దొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రధానంగా ఐదోవిడత జన్మభూమిలో సంక్షేమానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వం ఆదేశించామన్నారు. జన్మభూమిలో నియోజకవర్గానికి 2వేలు పించన్లు మంజూరు చేశామన్నారు. అర్హులను గుర్తించి నియోజకవర్గంలో పింఛన్లు మంజూరు చేయాలన్నారు. రేషన్‌కార్డులు, ఇళ్లు వంటి ఇతర సమస్యలు పరిష్కారం కోసం జన్మభూమి సభలో దరఖాస్తులు ఇవ్వాలని, వాటికి ఉగాదిలోపు పరిష్కరించి అందించ నున్నామని తెలిపారు. జన్మభూమి సభలను వినియోగించుకొని సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అధికారులు జన్మభూమి సభలో ఇప్పటికే ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన వారితో మాట్లాడించే ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటికే 5వేలు రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులు జరుగు తున్నాయని వాటిని వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయం భోగాపురంలో 90శాతం పని పూర్తయిందన్నారు. అదే విధంగా గిరిజన యూనివర్శిటీ నిర్మాణం కూడా పూర్తి కానుంది. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా పరిషత్ చైర్మన్ శోభస్వాతిరాణి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, టిడిపి నాయకులు ఐవిపి రాజు, డాక్టర్ వివిఎస్ ప్రసాద్ వార్డు కౌన్సిలర్ గేదెల ఆదిబాబు, వార్డు కౌన్సిలర్లు వార్డు ప్రజలు పాల్గొన్నారు. అంతకుముందు గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన వివరాలను కమిషనర్ సభ ముందు పెట్టారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞను ప్రజలతో చేయించారు. సభ అనంతరం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, లబ్ధిదారు లకు చంద్రన్నబీమా బాండ్లు, రేషన్‌కూపన్లు, పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజలు పలు సమస్యలపై దరఖాస్తులు అందజేశారు.



రేషన్ కార్డులను అందజేస్తున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

మొదటి పేజీ తరువాయి



కొత్తవలస మండలం చినరావుపల్లిలో అధికారుల నిలదీత

తొలిరోజే నిలదీతలు

మనుకున్న తెలుగు తమ్ముళ్ల పాచిక ఇక్కడ పారలేదు. సమస్యలు పరిష్కరించలేనప్పుడు ఇలాంటి జన్మభూమి సభలు ఎందుకు? అంటూ నెల్లిమర్ల మండలం జరజాపుపేట దళితకాలనీ ప్రజానీకం స్థానిక సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు ఆధ్వర్యాన అధికారులను నిలదీశారు. అర్హులకు పింఛన్లు ఇవ్వలేదని, ఇళ్లపై నుంచి వైద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నా పట్టించు కోలేదన్నారు. గరికిపేటలో అర్హులకు పింఛన్లు మంజూరు చేయకపోవడంపై వైసిపి నాయకులు నిలదీశారు. కొత్తవలస మండలం చినరావుపల్లిలో ఉపాధి పనుల కూలి, మరు గుదొడ్ల బిల్లులు చెల్లించకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే మండలం చిన్నపాలెంలో ఇనాం భూ సమస్య పరిష్కరించకపోవడంపై సిపిఎం ఆధ్వర్యాన రైతులు అధికారులను నిలదీశారు. 11గ్రామాల్లో 1204ఎకరాలు ఇనాం భూమి సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రశ్నించారు. ఇలాంటి కార్యక్రమాలు తమకు అక్కర్లేదంటూ అసహనం వ్యక్తం చేశారు.

పార్వతీపురం పట్టణంలో జరిగిన జన్మభూమిసభల్లో ఎమ్మెల్సీద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బి.చిరంజీవులును సిపిఎం,వైసిపి నాయకులు నిలదీశారు. మూడో వార్డులో సిపిఎం నాయకులు గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు, ఎస్.ఉమామహేశ్వరరావు, బి.సూరిబాబులు మాట్లాడుతూ గతంలో దేవునిబందను వేలాది రూపాయలు వెచ్చించి చదును చేశామని, 311 మందికి పట్టాలు కూడా ఇస్తామని అప్పటి తహశీల్దార్ హామీ ఇచ్చారని, ఇంత వరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కొంతమంది ఆ స్థలాన్ని ఆక్రమించి విక్రయాలు కూడా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని నిలదీశారు. సమస్యలు పరిష్కారం కాని జన్మభూమిలెందుకని వైసిపి పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ ఆధ్వర్యాన ఆ పార్టీ కౌన్సిల్ సభ్యులు రణబేరి బంగారునాయుడు, మంత్రి రవికుమార్ నిలదీశారు. దీంతో వైసిపి నాయకులకు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని అక్కడనుంచి వైసిపి నాయకులను పంపించేశారు.

పడిగాపులు

ముందు పడిగాపులు కాశారు. మధ్యాహ్నం 12గంటలు వరకు సేల్స్‌మేన్ రాలేదు. దీంతో లబ్ధిదారులు ఎండలోనూ, చెట్ల కింద నిరీక్షించారు. నీలకంఠాపురంలో గత ఏడాది సంక్రాంతి చంద్రన్న కానుకలు గిరిజనులకు అందలేదు. డిపో పరిధిలో 1023 కార్డుదారులు ఉన్నారు. ఈ ఏడాది కూడా వారికి సరుకులు అందే పరిస్థితి లేదు. నీలకంఠాపురానికి మూడు కిలోమీటర్ల దూరంలోని సుక్కుగూడ గ్రామం వద్ద అరకొర సిగ్నల్స్ వచ్చే చోటకు రమ్మని సేల్స్‌మేన్ బలరాం చెప్పడంతో వందలాది మంది లబ్ధిదారులు సుక్కుగూడ గ్రామానికి మంగళవారం చేరుకున్నారు. సాయంత్రం వరకు సిగ్నల్స్ లేకపోవడంతో లబ్ధిదారులు అక్కడే నిరీక్షించారు. అయినా పేదలంతా ఖాళీ చేతులతో ఇంటిబాట పట్టారు. ఈ ఏడాది కూడా తమకు చంద్రన్న కానుకలు అందే పరిస్థితి లేదంటూ గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో 28 డిపోలు ఉండగా, 15 డిపోల పరిధిలో ఆఫ్‌లైన్, 13 డిపోల పరిధిలో ఆన్‌లైన్ ద్వారా నిత్యావసరాలు ఇస్తున్నారు. నీలకంఠాపురం డిపోను ఆఫ్‌లైన్ చేసి సరుకులు ఇవ్వాలంటూ గిరిజనులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, నీలకంఠాపురం బిఎస్‌ఎన్‌ఎల్ టవర్ ఉన్నా, సిగ్నల్స్ సరిగా పని చేయకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి మండలమంతా ఆఫ్‌లైన్ చేసి సకాలంలో సరుకులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

'స్వచ్ఛ భారత్'లో జిల్లాకు మరో ఖ్యాతి

జాతీయ స్థాయిలో 20వ ర్యాంకు

ప్రజాశక్తి - విజయనగరం

బహిరంగ మలవిసర్జన రహితం దిశగా వడివడిగా అడుగులు వేస్తున్న విజయనగరం జిల్లా ఈ దిశగా మరో ఖ్యాతిని సాధించింది. దేశంలో ఒడిఎఫ్‌గా రూపొందుతున్న జిల్లాల్లో ఈ దిశగా అత్యంత ప్రగతి చూపుతున్న జిల్లాల్లో 20వ ర్యాంకుకు చేరుకుంది. స్వచ్ఛభారత్ మిషన్(గ్రామీణ) ఈ మేరకు జనవరి 1న తాజా ర్యాంకింగ్‌లను విడుదల చేసింది. 2016 మార్చిలో 674వ ర్యాంకులో నిలిచిన ప్రతి నెలకు తన ర్యాంకును మెరుగుపరుచుకుంటూ వస్తోంది. గడచిన ఏడాది అక్టోబరు 2 నాటికి 217వ ర్యాంకుకు చేరింది. ఫిబ్రవరి 15 నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా రూపొందించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మరుగుదొడ్ల నిర్మాణం ముమ్మరం చేసింది. దీని ఫలితంగా గత ఏడాదిలోనే జిల్లాలో 35 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో జిల్లా జాతీయ స్థాయిలో 20వ ర్యాంకుకు చేరుకోవడంతో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో జరుగుతున్న యీ స్వచ్ఛ యజ్ఞం జాతీయ స్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చింది.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ డి.శ్రీదేవి అన్నారు. మంగళవారం ఒకటో వార్డు దూబగెడ్డవారివీధిలో రూ.2లక్షల జనరల్ నిధులతో నిర్మించనున్న పైపులైన్ పనులకు, రెండో వార్డు గడివీధిలో రూ.6లక్షలతో రోడ్డు, కాలువల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటో వార్డులతోపాటు మిగతా వార్డుల్లో కూడా అవసరం దృష్ట్యా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, డిఇ ఎంఆర్ఎస్అప్పారావు, ఎఇలు ఆనందరావు, నర్సింహమూర్తి, శ్రీనివాసరావు తదితరులున్నారు.

'సురేష్' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

హైమావతి పరిశీలించారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

విద్యార్థుల కంటి సమస్యకు కారణమైన సురేష్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.రాజశేఖర్ డిమాండ్ చేశారు. పాఠశాల గేటు వద్ద బైఠాయించారు. తొలుత విద్యార్థులు పాఠశాల లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. దీంతో గేటు వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. సురేష్ పాఠశాలతో పాటు మిగతా పాఠశాలలను పరిశీలించి వసతిగృహ నిబంధనలు అమలు చేయని వారిపై చర్యలు చేపట్టాలని కోరుతూ బాలలహక్కుల కమిషన్ చైర్‌పర్సన్ హైమావతికి వినతి అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అధిక ఫీజులు గుంజుతూ విద్యార్థులను చేర్పించుకుంటున్న పాఠశాల యాజమాన్యాలు తగిన ప్రమాణాలు పాటించకుండా విద్యార్థులను అనారోగ్యం పాల్జేస్తున్నాయని అన్నారు. రోపించారు. వినోదం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పిల్లల రక్షణకోసం కనీస చర్యలు చేపట్టకపోవడంతో 200మంది విదార్థులు కంటిచూపు ప్రమాదంలో పడిందని అన్నారు.

డిప్యూటీ డిఇఒ తీరుపై జర్నలిస్టుల నిరసన

సురేష్ పాఠశాల సంఘటనపై ఆలస్యంగా స్పందించడమే కాకుండా, ప్రమాణాలు పాటించని పాఠశాలకు అనుమతులు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించిన జర్నలిస్టులపై డిప్యూటీ డిఇఒ సత్యనారాయణ అనుచిత వాఖ్యలు చేశారు. దీంతో మంగళవారం సాయంత్రం పట్టణంలోని విలేకర్లంతా నిరసనకు దిగారు. ప్రశ్నించిన విలేకరులను మెడపెట్టి గెంటివేయాలని, వారివల్ల చిన్న సంఘటనకు ఇంత ప్రాధాన్యం వచ్చిందంటూ కోపంతో ఊగిపోయారు. యాజమాన్యాన్ని ప్రశ్నించాల్సిన అధికారి వారిని వెనుకేసుకు రావడమే కాకుండా నిజాన్ని వెలికి తీసిన మీడియాను దుర్భాషలాడటంపై జర్నలిస్టులు మండిపడ్డారు. ఆయన తీరుకు నిరసనగా వారు పాఠశాల ముందు బైఠాయించగా యాజమాన్యం పాఠశాల వెనుక ద్వారం నుండి ఆయనను బయటకు పంపించింది. అధికారి అనుచిత వాఖ్యలు ఉపసంహరించుకొని తమకు క్షమాపణ చెప్పాలని, లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని, అధికారి తీరుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.



పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న జర్నలిస్టులు

వసతి గృహాన్ని పరిశీలించిన మంత్రి రంగారావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పట్టణంలోని గుమ్చి ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థుల కాలేజీ వసతి గృహాన్ని మంగళవారం రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ఆకస్మిక పర్యటన చేసి హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు, రూములు, ఇతర సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన స్వయంగా అన్ని రూములకు వెళ్లి పరిశీలించారు. తాము 200 మంది ఉన్నామని 7 మరుగుదొడ్లు ఉన్నాయని వీటిని నిర్మించాలని మంత్రిని ఈ సందర్భంగా విద్యార్థులు కోరారు. వాడుక నీరు బయటకు పోయేందుకు కాలువ లేకపోవడంతో మురికి నీరు నిల్వ ఉండి దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామన్నారు. దీంతోపాటు హాస్టల్‌లో సైకిల్ స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. హాస్టల్ వచ్చేందుకు సరైన రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థుల సమస్యలు విన్న మంత్రి హాస్టల్‌లో గ్రంథాలయం ఉందా అని అడిగారు. లేదని విద్యార్థులు సమాధానం చెప్పారు. దీంతో స్పందించిన మంత్రి హాస్టల్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయడంతోపాటు మరుగుదొడ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సామూహిక మరుగుదొడ్డిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్‌ను మంత్రి కోరారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిశీలించామని వీటన్నింటినీ పరిష్కరిస్తామని మంత్రి హామీనిచ్చారు. మంత్రితోపాటు జెడ్‌పి చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, కలెక్టర్ వివేక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ది గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి బాధిత పిల్లలకు పౌష్టికాహారాన్ని మంగళవారం అందజేశారు. సుమారు 50 మందికి కంటోన్మెంట్ విజయ్ నెట్‌వర్క్ ఆధ్వర్యాన వీటిని అందజేశారు. కార్యక్రమంలో ముంగినపూడి సూర్యలక్ష్మి, మంజుల, రవి, లత, సుధ, రమ, సునీ, రామకృష్ణ, సీతారాం, ప్రసాద్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంటోన్మెంట్

రోడ్ల పక్కన రాత్రి వేళల్లో నిద్రిస్తున్న వారికి వైమానిక దళ వెటరన్ ఉద్యోగులు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణ ఆధ్వర్యాన మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఆర్‌టిసి కాంప్లెక్స్, గంటస్థంభం, కన్యక పరమేశ్వరి ఆలయంతో పాటూ పలుచోట్ల వీటిని అందజేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి వారికి శాశ్విత ప్రాతిపదికను ఆశ్రయం కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఆశ్రమాలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మురళీధరరావు, మధుసూధనరావు, రమేష్, శివరాం, అనిల్, రమణారావు, విజయకృష్ణ, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి-కంటోన్మెంట్

సీతారాముల కల్యాణాన్ని రామనారాయణంలో బుధవారం నిర్వహిస్తామని ఎన్‌సిఎస్ ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 10 గంటలకు కల్యాణం జరుపుతామని భక్తులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

సమాజహిత కార్యక్రమాలు చేపట్టాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

డబ్బు సంపాదన ధ్యేయంగా కాకుండా సమాజ హిత కార్యక్రమాలకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. మంగళవారం తన నివాసంలో యువజన విభాగం విజయనగరం మండల అధ్యక్షులు భోగి రమణ ముద్రించిన నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ మండల యువజన విభాగం ఆధ్వర్యంలో పార్టీపరంగా కూడా పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆధ్యాత్మిక తలంపుతో ఆకర్షణీయంగా క్యాలెడర్‌ను ముద్రించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు ఆశపు వేణు, నాయకులు బి.బాస్కరరావు, బి.అప్పారావు, ఎస్.బంగారునాయుడు, జివి రంగారావు, మజ్జి త్రినాథ్, సత్తిరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

సిగ్నల్ లైట్లను ఢీకొట్టిన బస్సు



ప్రజాశక్తి-కంటోన్మెంట్

పట్టణంలోని సింహాచలం మేడ మలుపు వద్ద సిగ్నల్ లైట్లను ప్రైవేట్ బస్సు ఢీకొట్టింది. విశాఖపట్నం నుండి రాజాం వెళ్తున్న ఆర్‌టిసి అద్దె బస్సు మలుపు వద్ద వాహనాన్ని తప్పించబోయింది. ఈ క్రమంలో కొత్తగా నిర్మించిన సిగ్నల్ లైటును గుద్దారు. దీంతో సిగ్నల్ లైటు పాడైయింది. వెంటనే స్పందించిన పోలీసులు ఇక్కడ వాహన రాకపోకలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. కాగా పట్టణంలోని ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు అక్కడక్కడ జరగడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని వారు అంటున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ మేరకు కేసును ట్రాఫిక్ ఎస్‌ఐ సాగర్ బాబు దర్యాప్తు చేస్తున్నారు. కాగా రహదారులు విస్తరణ జరిగాక వాహన రాకపోకలకు ఇబ్బందులు లేని సమయంలో కూడా ఇలాంటి ఘటన జరగడం గమనార్హం.

ఒరిగిపోయి ఉన్న సిగ్నల్ లైటు

'సేవలు అభినందనీయం'

ప్రజాశక్తి-కంటోన్మెంట్

మారుమూల ప్రాంతాల్లో సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వివిఎస్ ప్రసాద్ తెలిపారు. స్థానిక రెవెన్యూ కమ్యూనిటీ హాలులో మంగళవారం నిర్వహించిన గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు మెరుగైన సేవలు అందజేస్తున్నారన్నారు. వారికి తమ సహకాం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సాంబశివరావు, పి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్

గ్రామీణ వైద్యుల పాత్ర కీలకం

జెడ్‌పి చైర్‌పర్సన్ స్వాతీరాణి

ప్రజాశక్తి-విజయనగరం కోట

గ్రామీణ వైద్యుల పాత్ర చాలా కీలకమైనదని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ స్వాతీరాణి తెలిపారు. గ్రామీణ వైద్యుల జిల్లా సభ్యుల నూతన సంవత్సర ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వాతీరాణి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య విషయంలో గ్రామీణ వైద్యులు చైతన్యం, అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎపి ఆర్‌ఎంపి ఫెడరేషన్ కార్యదర్శి గణపతిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అచ్చిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఐక్యతతో మెలగాలన్నారు. అనంతరం క్యాలెండర్‌ను చైర్‌పర్సన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు జోషి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.చిరంజీవి, శర్మ, ఐ.గోపి, సూర్యనారాయణ, సత్తారు రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి గారెలతో అలంకరణ

ప్రజాశక్తి-కంటోన్మెంట్

పట్టణంలోని కొత్తగ్రహారంలో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం గారెలతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆంజనేయస్వామిని దర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతిపై వెళ్లడం సంతోషం

పిటిసి ప్రిన్సిపల్ రాజశిఖామణి

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ఉద్యోగోన్నతిపై వెళ్లడం సంతోషంగా ఉందని పిటిసి ప్రిన్సిపల్ కె.రాజశిఖామణి తెలిపారు. పిటిసిలో ఆర్‌ఎస్‌ఐ నుండి ఉద్యోగోన్నతి పొంది పిటిసి నుండి అక్టోపస్‌కు కె.మురళీమోహన్, ఆర్‌ఎస్‌ఐగా ఇంటలిజెన్సీకి ఎన్.గోపాలనాయుడు రిలీవ్ అయిన సందర్భంగా వీరిద్దరికీ వీడ్కోలు సభను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజాశిఖామణి మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఐలు ఇద్దరు పిటిసి అభివృద్ధి కార్యక్రమాల్లో చాలా చురుకుగా పనిచేసేవారన్నారు. అనంతరం వారిద్దరికీ పూలమాలలు వేసి శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పిటిసి వైస్ ప్రిన్సిపల్ బి.మోహన్‌బాబు, డిఎస్‌పి ఎం.నరసింహారావు, ఆర్‌ఐలు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


ఉద్యోగులను సన్మానిస్తున్న పిటిసి ప్రిన్సిపల్

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం
బుధవారం
3 జనవరి 2018

శీతాకాలం.. పంట పుష్కలం

• కూరగాయల సాగుకు రబీ అనుకూలమే • సస్యరక్షణ చర్యలతోనే తెగుళ్ల నివారణ
• అధిక దిగుబడులకూ అవకాశం • వచ్చే రోజుల్లో ధర కూడా గిట్టుబాటు

ప్రజాశక్తి - బొబ్బిలి

కూరగాయల సాగుకు ఖరీఫ్ సీజనే కాదు, రబీ కూడా అనుకూలమే. శీతాకాలంలో అధిక ఆదాయాన్నిచ్చే పంటలు కూడా అనేకం ఉన్నాయి. ముఖ్యంగా దుంప కూరలు, క్యాబేజీ, కాలీఫ్లవర్‌తోపాటు ఏడాదంతా దిగుబడినిచ్చే టమాట, మిరప, వంగ పంటలు ఈ సీజన్‌లో సాగు చేయొచ్చని ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఖరీఫ్ పంటలతో పోలిస్తే రబీలో దిగుబడులు ఎక్కువగానే ఉంటాయని వారు చెబుతున్నారు.

ఈ ప్రాంతంలోని రామభద్రపురం, బొబ్బిలి, సీతానగరం, సాలూరు. తెర్లాం, పాచిపెంటల్లోని పలు ప్రాంతాల్లో కూరగాయల సాగు అధికంగా ఉంది. ఈ రబీలో కూరగాయల సాగులో నాణ్యమైన అధిక దిగుబడులు, తద్వారా అధిక ఆదాయం పొందాలంటే రైతులు కొన్ని మెళకువలు పాటించాలి. ముఖ్యంగా నీటి సౌకర్యం ఉంటేనే సాగుకు సిద్ధం కావాలి. చీడపీడలను తట్టుకుని దిగుబడినిచ్చే రకాలనే ఎంచుకోవాలి. ఆయా ప్రాంతాల్లో సిఫార్సు చేసిన వంగడాలనే వాడాలి. రబీలో చలి ఎక్కువగా ఉండడంతో సూక్ష్మధాతు పోషకాలు లోపించే అవకాశాలు ఎక్కువ. కాబట్టి ఈ ఎరువులను సిద్ధం చేసుకోవాలి.

కూరగాయల సాగులో హైబ్రీడ్ విత్తనాల సంకర తేజంతో దిగుబడులు పెరుగుతాయి. అందువల్ల వీటికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది. అయితే నాణ్యత లేని విత్తనాలు మార్కెట్‌ను ముంచెత్తే అవకాశం ఉంది. కాబట్టి వీటిని కొనేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. విత్తన సంచిపై లేబిల్‌పై ఉన్న ప్రమాణాలు, మొలక శాతం, జన్యు, భౌతిక స్వచ్ఛత, ఇతర పదార్థాల వివరాలు పరిశీలించడం మంచిది.

ఇది అనుకూల సమయం



వివిధ రకాల కూరగాయల సాగుకు ఇది అనుకూల సమయం. అయితే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వపరంగా ప్రోత్సాహం లభిస్తోంది. హెక్టారుకు సగం రాయితీ అందిస్తోంది. ఒక్కో రైతుకు రూ.రెండువేల నుంచి ఆరు వేల వరకు అందిస్తాం. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

ఎస్.వెంటకరత్నం, ఉద్యానశాఖ ఇన్‌ఛార్జి అధికారి, బొబ్బిలి.

వివిధ పంటల్లో కనీసం ఉండాల్సిన విత్తన ప్రమాణాలు

పంట	మొలక శాతం	భౌతిక స్వచ్ఛతా శాతం
టమాట	70	98
వంగ	70	98
మిరప	60	98
క్యాబేజీ	65	98
కాలిఫ్లవర్	65	98
ఉల్లి	70	98
క్యారెట్	60	95

మిరప



తెగుళ్ల నివారణకు కిలో విత్తనానికి 3 గ్రాముల కాస్టాన్ లేదా 3 గ్రాముల మాంకోజెబ్ కలిపి శుద్ధి చేయాలి. రసం పీల్చే పురుగు నివారణకు కిలో విత్తనానికి ఎనిమిది గ్రాముల ట్రైసోడియం అర్థోఫాస్ఫేట్‌తో విత్తనశుద్ధి చేయాలి. సెంటు నారుమడిలో 80 గ్రాముల ఫిప్రోనిల్ గుళికలు, మూడు గ్రాముల కాపర్ అక్సీక్లోరైడ్‌ని లీటరు నీటిలో కలిపి విత్తనం నాటిన తొమ్మిది నుంచి 13 రోజుల్లో జవజవ తడపాలి.

వంగ



ఎత్తైన నారుమళ్లలో పెంపకానికి విత్తనాలను 50 డిగ్రీల సెల్సియస్ వద్ద నీటిలో 30 నిమిషాలపాటు నానబెట్టి నీడలో ఆరపెట్టాలి. ఆ తర్వాత థైరమ్ గాని, మాంకోజెబ్ ట్రైకోడెర్మా విరిడితో శుద్ధి చేయాలి. మాగుడు తెగులు నుంచి రక్షించడానికి లీటరు నీటిలో మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు, మూడు సార్లు నారును తడపాలి.

క్యాబేజీ



కిలో విత్తనానికి మూడు గ్రాముల థైరమ్‌ను వాడాలి. లీటరు నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌తో నేలను తడపాలి. దాంతో నారుకుళ్లు తెగులు అదుపులో ఉంటుంది. లీటరు నీటిలో 2.5 మిల్లీలీటర్ల మలాథియాన్‌ను కలిపి పిచికారీ చేస్తే ఆకు తినే పురుగు నుంచి రక్షణ ఉంటుంది.

ఉల్లి



కాప్టాన్, థైరమ్‌ల్లో ఏదో ఒకదానితో విత్తనశుద్ధి చేయాలి. నారుమడిలో విత్తనాన్ని పల్చగా వరుసల్లో పోయాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్‌తో నారుకుళ్లు, కార్బోఫ్యూరాన్ గుళికలతో రసం పీల్చే పురుగులను నివారించొచ్చు.

టమాట



రసం పీల్చే పురుగు నుంచి కాపాడుకునేందుకు ఐదు గ్రాముల ఇమిడాక్లోప్రిడ్, తెగుళ్ల నివారణకు మూడు గ్రాముల థైరమ్ గాని మెటలాక్సిల్ గాని, ఆ తర్వాత నాలుగు గ్రాముల ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేయాలి. విత్తే ముందు లీటరు నీటిలో మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ చొప్పున కలిపి నారుమళ్లు శుద్ధి చేయాలి. దీంతో నారుకుళ్లు ఆశించదు. దిగుబడి కూడా బాగా వస్తుంది.

విత్తన మొలక శాతం పరీక్షించాకే నారుమడులు పెంచుకోవాలి. గింజలను పేపర్‌లో వరుసగా ఒకదాని పక్కన మరొకటి పెట్టి పేపరు చుట్టాలి. ఆ తర్వాత చీకట్లో ఉంచి ఉదయం, సాయంత్రం పూట నీటితో తడిచేయాలి. వంగ, టమాట, విత్తనాలు ఐదు నుంచి ఆరు రోజులు, మిరప 10 నుంచి 11 రోజుల్లో మొలకెత్తుతాయి. మొత్తం 100 విత్తనాలకు ఎన్ని మొలకెత్తితే అంత శాతంగా నిర్ధారించుకోవాలి.

నారు పెంపకం

దీన్ని రెండు విధాలుగా చేపట్టొచ్చు. ఒకటి నారు మడుల ద్వారా, రెండోది ప్లగ్ ట్రేల ద్వారా. ముఖ్యంగా వంగ, మిరప, టమాటలో నారు కుళ్లు తెగులు అధికంగా ఉంటుంది. దీంతో మొక్కలు ఎక్కువగా చనిపోతాయి. ఇది నీటి ద్వారా ఇతర నారు మొక్కలకు కూడా సోకి అన్ని చచ్చిపోతాయి. కనుక ఎత్తైన నారుమడులు తయారు చేసుకుని నారు పెంచుకోవాలి. ఎకరం పొలంలో నాటడానికి సరిపోయే విత్తనం పెంచడానికి నాలుగు మీటర్ల పొడవు, ఒక మీటరు వెడల్పు ఉన్న నారుమడులు 8 నుంచి 10 కావాలి. వీటిని భూమిపై నుంచి 15 సెంటీ మీటరు ఎత్తులో ఉండేలా తయారు చేయాలి. అధికంగా ఉండే నీరు నారులో నిలిచిపోకుండా వెంటనే బయటకు పోతుంది. తెగుళ్ల భయం ఉండదు. విత్తన మోతాదు రకాలను, హైబ్రీడ్లకు వేర్వేరుగా ఉంటుంది. నారుమడిలో విత్తే ముందు శుద్ధి చేస్తే తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోవచ్చు. పొలంలో నిర్దేశించిన సంఖ్యలో మొక్కలు ఉండి దిగుబడులు పెరుగుతాయి.

ప్లగ్ ట్రేలలో నారు పెంపకం

కూరగాయల్లో నారు పెంపకానికి ఆధునిక పరి జ్ఞానాన్ని ఉపయోగించొచ్చు. హైబ్రీడ్ కూరగాయల విత్తనాల ధర చాలా ఎక్కువ. ఒక్క గ్రాము విత్తనం ధర రూ.35 నుంచి 70 వరకు ఉంటుంది. సంప్రదాయ పద్ధతిలో కూరగాయల నారు చేపట్టినప్పుడు కుళ్లు, మృత్తికా సమస్యలతో చనిపోవడం, ఎదుగుదల లేకపోవడంతో నష్టం జరుగుతుంది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన 'ప్లగ్ ట్రే' పరిజ్ఞానంతో ప్రయోజనాలు చాలా ఉన్నాయి.

ప్లగ్ ట్రేలో ముందుగా బాగా చిలికిన కొబ్బరి పీచును నింపాలి. తర్వాత మధ్యలో వేలుతో చిన్న గొయ్యి చేయాలి. అందులో ఒక్క గింజ నాటాలి. ఆ తర్వాత కొబ్బరి పీచుతో కప్పాలి. అది 300 నుంచి 400 శాతం నీటిని నిలుపుకునే సామర్థ్యం కలిగి ఉంటుంది. కనుక వెంటనే విత్తనాలకు నీరందించాల్సిన అవసరం లేదు. పంటలను బట్టి 10 ట్రేలను ఒక దానిపై మరొకటి పెట్టొచ్చు. ట్రేలో నింపేందుకు వాడే పీచును వేప చెక్క, శిలీంద్రనాశకాలతో శుద్ధి చేయాలి. ఒక్కో ట్రే నింపడానికి కిలో నుంచి 1200 గ్రాముల పీచు అవసరం ఉంటుంది. విత్తనం నాటిన ట్రేలను మూడు నుంచి ఆరు రోజులపాటు చీకట్లో ఉంచాలి. ట్రేలపై పాలథీన్ కవర్‌తోనైనా కప్పాలి. తద్వారా పీచులోని తేమ ఎక్కువ సమయం ఉంటుంది. మొలక వస్తుంటే వెంటనే ట్రేలను ఒక్కొక్కటిగా పర్చాలి. లేదంటే నారు మొక్కలు పొడుగ్గా,



బలహీనంగా పెరుగుతాయి. ఆ తర్వాత ట్రేలను షేడ్, నెట్‌హౌస్‌ల్లోకి తరలించాలి.

నారుకుళ్లు సోకకుండా శిలీంద్రనాశకాలను కలిపిన నీటితో ట్రేలను తడపాలి. మొక్కలు 12 నుంచి 20 రోజుల్లో నీటిలో కరిగే ఎరువులు లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. దీంతో నారు బాగు పెరుగుతుంది. వాటిని ప్రధాన పొలంలో నాటే ముందు నీటిని ఆపేసి షేడ్ నెట్ నుంచి తొలగించి గట్టి పర్చాలి. మొక్కలను బట్టి 21 నుంచి 42 రోజుల్లో ప్రధాన పొలంలో నాటడానికి సిద్ధంగా ఉంటాయి. విత్తనాలు మొలకెత్తిన ఏడు నుంచి 10 రోజుల్లో పురుగు మందులు పిచికారీ చేయాలి.

మండుతున్న కూరగాయాలు

• కార్తీక మాసం తర్వాతా తగ్గని ధరలు • రైతుబజారుల్లోనూ అదే పరిస్థితి
• సామాన్యులు బెంబేలు • పంట చేతికి రాకపోవడమే కారణం • ధరల నియంత్రణలో విఫలం



ప్రజాశక్తి - కంటోన్మెంట్

కూరగాయాల ధరలు మండుతున్నాయి.. కార్తీకమాసం నెల క్రితమే వెళ్లిపోయినా ధరలు దిగి రానుంటున్నాయి.. సామాన్యులు సైతం ఎక్కువగా వినియోగించే బీర, బెండ కాయలు ప్రియంగా ఉన్నాయి.. పంట చేతికి రాకపోవడమే కారణమని ఇటు రైతులు, అటు వ్యాపారుల నుంచి సమాధానాలు వినిపిస్తున్నాయి.. ధరల నియంత్రణను ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

నిత్యాసరాలలైన కూరగాయాల ధరలు ఆకాశంలో ఉన్నాయి. ఇతర సరుకుల ధరలు కూడా అదే దారిలో నడుస్తున్నాయి. పండగ ముందు వాటిని చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రైతు బజారుల్లోనే అధికంగా ఉంటే ఇంక మార్కెట్‌లో ఇంకేం కొనగలమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్న వరకు హెచ్చు తగ్గులు ఉన్నప్పటికీ నెలరోజుల నుంచి ధరలు స్థిరంగా ఉండిపోయాయి. సక్రమంగా పంట చేతికి రాకపోవడం, మంచు ప్రభావం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి కాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోందని చెప్పి, వ్యాపారుల మాయాజాలమే ప్రధాన కారణమని తెలుస్తోంది. పట్టణంలోని ఒక్కో రైతుబజారుకు 200 నుంచి 300 క్వింటాళ్ల కూరగాయలు వస్తుంటాయి. వేకువజామునే రైతులు పంటలు తీసుకొస్తారు. మార్కెట్‌లో కొని తెచ్చి అమ్మేవారు కూడా అప్పుడే ఇక్కడికి చేరుకుంటారు. సాయంత్రం ఏడింటి వరకు వ్యాపారం సాగుతుంది. ఒక్కో బజారుకు రోజుకు రెండు వేల నుంచి మూడు వేలమంది కొనుగోలుదారులు వస్తుంటారు.



రైతుబజారులోని ధరల పట్టిక

పెరిగిన ధరలు

నెలరోజులతో పోలిస్తే ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అప్పుడూ, ఇప్పుడూ కేజీకి వంగ రూ.26, ఉల్లి రూ.39 ధరే పలుకుతున్నాయి. గోరుచిక్కుడు, క్యాబేజీ, బీట్ రూట్ వంటి అలాగే ఉన్నాయి. టమోటా రూ12 నుంచి 15, బెండ గతంలో రూ.28 నుంచి 30 ఉంటే ఇప్పుడు రూ.36 నుంచి 40కు చేరింది. బీర రూ.30 నుంచి 38కి, దొండ రూ.22 నుంచి 26కు, కాకర రూ.22 నుంచి 25, కేరట్ 35 నుంచి 44కు, పొడుగు చిక్కుడు రూ.22 నుంచి 30కు, పచ్చిమిర్చి రూ.26 నుంచి 38కి, ఫ్రెంచి బీన్స్ రూ.32 నుంచి 36కు, కాప్సికం రూ.28 నుంచి 40కు ఎగబాకాయి. వీటిని కొనాలంటే భయపడుతున్నారు.



కూరగాయలు కొంటున్న మహిళ



రైతుబజారులో అంతంతమాత్రంగా ఉన్న కొనుగోలుదారులు

కొనలేకపోతున్నాం



కార్తీకమాసం నుంచి ఇప్పటి వరకు ధరలు ఒకేలా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కూరగాయలు కొనలేకపోతున్నాం. కొన్ని బాగా పెరిగిపోతే, మరికొన్ని కేవలం రూ.ఐదు వరకే తగ్గాయి. దీనివల్ల ప్రజలకు పెద్దగా ఉపయోగం లేదు. ధరలను వెంటనే నియంత్రించాలి.

కె.శ్రీను, బొగ్గులదిబ్బ.

ధరలు తగ్గేదెప్పడో?



కూరగాయల ధరలు పెరగడమే తప్ప తగ్గడంలేదు. ఇలాగైతే కూరలు వండుకోవడం, తినడం మానుకోవాల్సిందే. రైతులను అడిగితే తమకు సగం కూడా రావడంలేదని చెబుతున్నారు. ఇక్కడ ధర అధికంగాఉంది. ప్రభుత్వం స్పందించి, దీనిపై చర్యలు తీసుకోవాలి.

ఎం.జయరాజు, కంటోన్మెంట్.

కూరగాయలు రావడం తగ్గింది



కూరగాయల పంట ప్రస్తుతం లేకపోవడంతో బజారుకు రావడం తగ్గింది. మరో 20రోజుల్లో పరిస్థితి అదుపులోకి రావచ్చు. బెండ, బీరకాయల ధర కొంతకాలంగా స్థిరంగా ఉంది. మిగతావి కొంత పర్వాలేదు. మా వద్ద బోర్డు రేటుకే అమ్మేలా చూస్తున్నాం.

ఉమామహేష్, ఎస్టేట్ అధికారి, ఆర్అండ్‌బి రైతుబజారు.



సందడిగా ఉన్న మెయిన్ రోడ్డు

పట్టణానికి పండగ శోభ



బట్టలు కొంటున్న యువత

ప్రజాశక్తి - విజయనగరంటౌన్

పట్టణానికి పండగ శోభ అప్పుడే వచ్చేసింది. దుస్తులు, చెప్పులు, అలంకరణ సామగ్రి అమ్మే దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. రోజంతా ప్రధాన రహదారి, బాలాజీ మార్కెట్ రద్దీగా కనిపిస్తున్నాయి. యువత ఇప్పటికే దుస్తులు కొనడంలో తలమునకలై ఉండగా, పెద్దలు, స్త్రీలు ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు తరలి వస్తున్నారు. రోడ్డు పక్కనే ఉన్న దుకాణాలు కూడా సందడిగా మారాయి. తమ షాపుల్లో తక్కువ ధరలకే అమ్ముతున్నామంటూ ప్రచారాల హోరెత్తిస్తున్నాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తూ కొనుగోలు దారులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. అన్ని షాపుల్లో కొత్త మోడళ్లను ఇప్పటికే తీసుకొచ్చారు. గతం కంటే ఈసారి జిఎస్‌టితోపాటు ధరల భారం పెరిగిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



రోడ్డు పక్కన దుస్తులను కొంటున్న యువకులు



మెయిన్‌రోడ్డుపై అలంకరణ వస్తువులు కొంటున్న యువతులు





చెప్పుల దుకాణంలో మోడళ్లను పరిశీలిస్తున్న మహిళలు



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న ఓ బట్టల దుకాణం

ఇనాం భూముల సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి - కొత్తవలస

ఇనాం భూముల రైతుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ, రైతు భూములను అప్పనంగా పరిశ్రమలకు, బడా పెట్టుబడిదారులకు అప్పగించడం అభివృద్ధి కాదని మండలంలోని చిన్నిపాలెంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో సిపిఎం ఆధ్వర్యాన రైతులు అధికారులను నిలదీశారు. చిన్నిపాలెం, చినరావుపల్లి, రెల్లి, అప్పన్నదొరపాలెంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం కొత్తవలస డివిజన్ నాయకులు డేగల అప్పలరాజు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు, రైతులు షేక్ సయ్యద్, చిన్నిపాలెం సర్పంచ్ దాలయ్య, మొయ్యి దేముడుబాబు, చిటికి రెడ్డి, సత్యనారాయణ తదితరులు అధికారులను ఇనాం భూముల సమస్యలపై నిలదీశారు. చిన్నిపాలెంలో 1204 ఎకరాలు, ఉత్తరాపల్లి, కొత్తూరు, వియ్యపాలెం, నిడిగట్టు, సింహాద్రిపాలెం, దత్తి తదితర గ్రామాల్లో భూములను సిఎంఆర్ సంస్థకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. 1978 నుంచి రైతులకు హక్కు పత్రాలు, సాగు హక్కు ఉన్నప్పటికీ ఇనాందారు ఎవరో తెలియనప్పటికీ 1968 నుంచి ఇనాందారులకు రికార్డులున్నట్టు రెవెన్యూ అధికారులు సృష్టించారని ఇది ఎంత వరకు న్యాయమని నిలదీశారు. రికార్డులు ట్యాపరింగ్ చేసి ఇటీవల కాలంలో భూమిని కన్వర్షన్ చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. నేటి వరకు రైతులు సాగులో ఉన్నప్పటికీ వారికి సాగు హక్కు కల్పించడంలేదన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు గానీ, సాగు హక్కుపత్రాలు గానీ ఇవ్వడంలేదని సిపిఎం నాయకులు నిలదీశారు. ఈ సమస్యపై డిటి అప్పలరాజు, ఆర్ఐ తిరుపతిరావు, ఎంపిడిఒ నారాయణరావు, జెడ్పీటిసి సభ్యులు కోళ్ల రమణమ్మ, టిడిపి మండలశాఖ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ మధ్య ఘర్షణ జరిగింది. ఈ భూములపై సమగ్ర దర్యాప్తు చేసి రైతుకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు వినతిని ఇచ్చారు. చినరావుపల్లిలో ఇప్పటి వరకూ మరుగుదొడ్లకు బిల్లులు, ఉపాధిహామీ బిల్లులు చెల్లించలేదని అధికారులను నిలదీశారు. రెల్లిలో జరిగినసభలో మండల ప్రత్యేకాధికారి జి.నాగమణి, జెడ్పీటిసి, వైస్ఎంపిపి పి.రాజన్న విద్యార్థులకు పింఛన్లు అందజేశారు.

సిపిఎం ఆధ్వర్యాన రైతుల ఆందోళన



కొత్తవలస : అధికారులను నిలదీస్తున్న రైతులు

లక్కవరపుకోట : ప్రజా సంక్షేమానికే జన్మభూమి-మాఊరు గ్రామసభని ఎస్.కోట ఎమ్మెల్యే కె.లలితకుమారి అన్నారు. మండల కేంద్రం లోనూ, ఖాసాయిపేట, వీరభద్రపేటల్లో జరిగిన గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. ఖాసాపేటలో ఉపాధిహామీ పథకం నిధులు రూ.113 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రమణమూర్తి, జెడ్పిటిసి సభ్యులు కె.ఈశ్వరరావు, ప్రత్యేకాధికారి బి.సత్యనారాయణ, తహశీల్దార్ జె.రాములమ్మ, ఎంపిడిఒ జివి రమణమ్మ, అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, సర్పంచులు కె.నాగమణి, కనకమహాలక్ష్మి, దుడ్డు అప్పలకొండ, నియోజకవర్గ సమన్వయకర్త కెబిఎ రాంప్రసాద్ పాల్గొన్నారు.



దత్తిరాజేరు : చంద్రన్న కానుకలను అందజేస్తున్న ఎంపిపి



సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి

ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి

ప్రజాశక్తి - బొండపల్లి

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి అన్నారు. మండలంలోని ముద్దూరు, కెరటాం, బిల్లలవలస, నెలివాడ గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. తొలుత ఎంపిడిఒ ఆధ్వర్యాన బిల్లలవలస, ముద్దూరు జరిగిన సభలో ఆమె మాట్లాడారు. సమస్యలను తెలుసుకొనేందుకే ప్రభుత్వం జన్మభూమి-మావూరు ద్వారా అధికారులను గ్రామాలకు పంపామన్నారు. ఎమ్మెల్యే కెఎ నాయుడు మాట్లాడుతూ బిల్లలవలసలో 20 పింఛన్లు మంజూరు చేసినట్టు ఆయన ప్రకటించారు. అనంతరం చంద్రన్న స్కాలర్‌షిప్‌ల చెక్‌లను జెడ్పీచైర్‌పర్సన్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి పి.ఎల్లమ్మ, జెడ్పిటిసి సభ్యులు బి.బాలాజీ, మండల ప్రత్యేకాధికారి కెబిటి సుందరి, ఎఎంసి చైర్మన్ నర్సింహవర్మ, హెచ్‌డిటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు : మండలంలోని విజయరాంపురం, ఎస్.చింతలవలస, షికారుగంజి, పి.లింగాలవలసలో జన్మభూమి- మాఊరు గ్రామసభలు జరిగాయి. విజయరాంపురంలో జరిగిన సభలో ఎంపిపి బి.రాజేశ్వరి లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన టెంట్‌హౌస్ పంపిణీ చేశారు. అనంతరం చంద్రన్న బీమా కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరావు, ఎంపిడిఒ కృష్ణవేణమ్మ, తహశీల్దార్ కల్పవల్లి, పలుశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు

ఎన్ఎంసి బిల్లు అప్రజాస్వామికం

ప్రజాశక్తి - గజపతినగరం

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎన్ఎంసి బిల్లు అప్రజాస్వామికమని స్థానిక ఐఎంఎ సభ్యులు డాక్టర్ బి.ఎస్.ఆర్. మూర్తి, వి.నారాయణమూర్తి, వి.కృష్ణారావు, ఎస్.పెద్దినాయుడు, బి.నాగనరేంద్ర, ఎ.దేవీప్రసాద్ పేర్కొన్నారు. ఎన్ఎంసి బిల్లుకు నిరసనగా మంగళవారం ఉదయం 6నుంచి సాయంత్రం 6 వరకు ఆసుపత్రులను మూసివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్, హోమియో, తదితర బ్రిడ్జి కోర్సుతో ఆల్లోపతి సేవలు అందించడానికి అవకాశం కల్పించడం దారుణమన్నారు. ప్రైవేట్ వైద్య కాలేజీలకు ఇష్టానుసారంగా వ్యవహరించడానికి అవకాశం ఇవ్వడం, రాష్ట్రాలకు సరైన ప్రాధాన్యత లేకపోవడం దారుణమన్నారు. వైద్య విద్యను సరైన పద్ధతిలో నియంత్రించడానికి యూనివర్శిటీలకు అవకాశం లేకపోవడం హాస్యాస్పదమని అన్నారు.

ఆట, పాటల్లో రాణింపు

ప్రజాశక్తి -శృంగవరపుకోట

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆటల పోటీలు నిర్వహించారు. ధర్మవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని సర్పంచి గొర్లి దేముడు వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆట, పాటల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కమలవాణి, ఆర్ఎస్ఒ జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



రుణ పత్రాలను అందజేస్తున్న జెడ్‌పిటిసి సభ్యులు రమణమ్మ

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కొత్తవలస

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను జెడ్పీటిసి సభ్యులు కోళ్ల రమణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి.నారాయణరావు, డిప్యూటీ తహశీల్దార్ జి.అప్పలరాజు, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ కనకల శివ, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్ సాగుతో లాభదాయకం

ప్రజాశక్తి - మెంటాడ

జాతీయ ఆహారభద్రత పథకంలో భాగంగా రబీసీజన్‌లో డ్రమ్‌సీడర్ విధానం ద్వారా వరిసాగు చేసినట్టయితే అధిక లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి ఎల్.రాజశేఖర్ సూచించారు. మంగళవారం మెంటాడలో పి.శ్రీనివాసరావు, ఎల్.కృష్ణకు చెందిన ఆరు ఎకరాల్లో వరిసాగు డ్రమ్‌సీడర్‌తో నాటు వేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిఇఒ అప్పలనాయుడు, ఎన్ఎస్ఎఫ్ శివ, సిఆర్‌పి అప్పారావు, చిన్నంనాయుడు పాల్గొన్నారు.



డ్రమ్‌సీడర్ ద్వారా సాగుపై అవగాహన కల్పిస్తున్న ఎఒ

ప్రారంభం ఆలస్యం... గంటలోనే ముగింపు

గజపతినగరం : వారు వచ్చిందే రెండు గంటలు ఆలస్యం... ఆపై పూర్తిస్థాయి సభ నిర్వహించకపోగా గంటలోనే తూతూ మంత్రంగా ముగించేశారు. ఇదీ మండలంలోని ఎం.కొత్తవలసలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి సభ తీరు. గ్రామసభ ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా ముఖ్యఅతిథి స్థానిక ఎమ్మెల్యే కెఎ నాయుడు రాకకోసం అధికారులు ఎదురు చూశారు. ఆయన వచ్చాక 11.30గంటలకు సభ ప్రారంభించి 12.30గంటలకు వెనుదిగారు. అధికారులు కూడా 10.30గంటల వరకు గ్రామసభ వద్దకు ఎవరూ రాలేదు. అనంతరం 11.30 గంటలకు ప్రారంభమైన సభలో తమ గ్రామానికి గతంలో బస్సు సౌకర్యం ఉండేదని, ఇప్పుడు నడవడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో లోఓల్టేజి సమస్య వల్ల వీధి దీపాలు వెలగడంలేదని, ఇళ్లపైనే విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. రంగుపురం గ్రామానికి చెందిన గాతల సన్యాసమ్మ భర్త చనిపోయి ఐదేళ్లయినా పింఛన్లు మంజూరు కాలేదని, ఇదే గ్రామానికి చెందిన శీర ప్రసన్న వికలాంగురాలైనా పింఛను ఇవ్వలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్ సమస్యలను 15రోజుల్లో పరిష్కరిస్తామని, అర్హులందరికీ పింఛన్లు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. పింఛన్లపై గ్రామస్తులు ఎమ్మెల్యేను అడగ్గా బాధితులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ సభకు రంగుపురం ఎంపిపి స్కూల్‌కు చెందిన విద్యార్థులు 9గంటలకు రాగా, 1గంట వరకు నిరీక్షించారు. గ్రామస్తులు కూడా సభ వద్ద వచ్చి ఏదో ఇస్తారన్న ఆశతో వచ్చి ఎదురు చూసి వెనుతిరిగారు. కార్యక్రమంలో ఎంపిపి జి.శ్రీదేవి, ఎంపిడిఒ బి.ఈశ్వరరావు, వైస్ఎంపిపి కె.పోలినాయుడు, టిడిపి నాయకులు రావి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు జి.అప్పలనాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వెంకటరమణ, ఆత్మ చైర్మన్ ఎ.లక్ష్మునాయుడు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరుకు రైతులంటే చిన్నచూపా?

శృంగవరపుకోట : చెరుకు రైతులను చిన్నచూపు చూస్తున్నారని భవానీనగర్‌కు చెందిన జైవిష్ణు అనే బెల్లం క్రషర్ రైతు అన్నారు. మండలంలోని కిల్తంపాలెంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అధికారులు, విద్యుత్ సిబ్బంది బెల్లం క్రషర్ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బెల్లం క్రషర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలేదని, ఇచ్చిన వాటికి అధిక మొత్తంలో రుసుం వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఎఇ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానన్నారు. రాయివానిపాలెంకు గ్రామకంఠాన్ని పేదలకు ఇవ్వాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందించడంలేదన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మన్మధరావు, ఎంపిపి రెడ్డి వెంకన్న, ఎపిఎం అప్పలనాయుడు, పలుశాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

మెంటాడ : మండలంలోని ఆంద్ర, లోతుగెడ్డ, కుంటినవలస, పెదచామలాపల్లి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ నిరుపేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న కానుకలు, రైతులకు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ సాధికారిత పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్‌పి భంజ్‌దేవ్, ఎంపిడిఒ జి.వెంకటరావు, వైస్ఎంపిపి చలుమూరి వెంకటరావు, తహశీల్దార్ ఆర్.ఎర్రన్నాయుడు, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇదీ 'జన్మభూమి' సభ తీరు



గజపతినగరం : ఎమ్మెల్యేకు సమస్యలు తెలుపుతున్న గ్రామస్తులు



మెంటాడ : సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్



ఎస్.కోట : విద్యుత్ సమస్యపై వివరణ ఇస్తున్నఎఇ

పలుచోట్ల 'జన్మభూమి' ప్రారంభం

జిల్లాలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. సమస్యలు పరిష్కారం కానప్పుడు జన్మభూమి కార్యక్రమం నిర్వహించడమెందుకని అధికారులను సిపిఎం, వైసిపి నాయకులు నిలదీశారు. పలుచోట్ల సమస్యలపై వినతులు అందాయి.



చీపురుపల్లిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే మృణాళిని

ప్రజాశక్తి-చీపురుపల్లి

అవినీతి రహిత పాలనే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని తెలిపారు. మండలంలోని దేవరపొదిలాం, నిమ్మలవలసల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. అంతకుముందు ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దేవరపొదిలాంలో రూ.2.59 లక్షల ఉపాధి నిధులతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, రూ.4.67 లక్షల నిధులతో పనులు పూర్తయిన శ్మశాన వాటికను మృణాళిని ప్రారంభించారు. గొల్లలములగాం, గొల్లలపాలెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి జెడ్‌పిటిసి సభ్యులు మీసాల వరహాలనాయుడు, తహశీల్దార్ బిఎం ముక్తేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, ఆర్‌ఇసిఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, మండల తెలుగుదేశం అధ్యక్షులు రౌతు కామునాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు మీసాల వరహాలనాయుడు, సర్పంచి ఎం.రమేష్, ఎంపిటిసి సభ్యులు బి.సూర్యనారాయణ, ఎంపిడిఒ పి.రామకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ కెఎస్ఎన్ మూర్తి, వ్యవసాయశాఖ ఏడిఏ వేణుగోపాల్, సోషల్ వెల్ఫేర్ అధికారి మంగళగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దెంకాడ : మండలంలోని చొల్లంగిపేట, డి.కొల్లాంల్లో ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిపి కంది చంద్రశేఖర్‌రావు, జెడ్‌పిటిసి సభ్యులు పతివాడ అప్పలనారాయణ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లను జన్మభూమి అనంతరం ఇస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులు తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి సరుకులను అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.పెంటయ్య, ఎంపిడిఒ జివిఎస్ నిర్మలాదేవి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

భోగాపురం : జన్మభూమి కార్యక్రమాన్ని మండలంలోని తూడెం, కౌలువాడ, చెరుకుపల్లి, లింగాలవలసల్లో నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు ప్రారంభించారు. తొలుత లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, ఇ-పాస్ పుస్తకాలు, చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. జన్మభూమి-మా ఊరును అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కౌలువాడలో ఎమ్మెల్యే సమక్షాన జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కనకరాజు, ఎంపిపి కర్రోతు బంగార్రాజు, ఎంపిడిఒ పద్మజ, తహశీల్దార్ శ్రీకాంత్, ఐసిడిఎస్ ఎపిఒ ఆరుద్ర, వెలుగు ఎపిఎం పద్మ, టిడిపి లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, సిహెచ్‌సి ఛైర్మన్ తమ్మినాయుడు, సర్పంచులు, నాయకులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

గుర్ల : జన్మభూమి కార్యక్రమాన్ని మండలంలోని ఎస్ఎస్ఆర్‌పేట, చింతలపేటల్లో జెడ్‌పిటిసి సభ్యులు తిరుమలరాజు పద్మిని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసభలను నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రవిచంద్ర, డిటి కె.సత్యం, వెలుగు ఎపిఎం సిహెచ్ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దెంకాడలో చంద్రన్న సరుకులను అందజేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి సభ్యులు

సమస్యలపై నిలదీత

నెల్లిమర్ల : సమస్యలు పురిష్కరించని జన్మభూమి సభలెందుకు పలు గ్రామాల్లో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఐదో విడత జన్మభూమి సభలను మంగళవారం నగర పంచాయతీ గరికిపేట, వల్లూరు, కొండగుంపాం, జరజాపుపేటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరజాపుపేట దళిత కాలనీలో నిర్వహించిన జన్మభూమి సభలో సమస్యలపై అధికారులను సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు నిలదీశారు. నగర పంచాయతీలో సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. పక్కా గృహాల మంజూరులో అర్హులకు మొండిచేయి చూపుతున్నారన్నారు. అనంతరం గరికిపేటలో నిర్వహించిన సభలో సమస్యలపై అధికారులను వైసిపి నాయకులు ఎం.రాజాబాబు నిలదీశారు. కార్యక్రమంలో కమిషనర్ టి.జయరాం, ఎంపిడిఒ రాజ్‌కుమార్, ఎంపిపి ఎస్.వనజాక్షి, నాయకులు ఎస్.రవిశేఖర్, జి.రామారావు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న సిఐ రఘువీర విష్ణు

పోలీసుల ఆధ్వర్యాన వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-భోగాపురం

పోలీసు శాఖ ఆధ్వర్యాన వృద్ధ మిత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని సిఐ రఘువీరవిష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను అన్నివిధాలా ఆదుకోవాలన్నారు. వారికి సహాయ సహకారాలు అందజేయాలన్నారు. వృద్ధులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది వృద్ధులకు భోజనాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు మహేష్, జె.తారకేశ్వరరావు, వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ రామ్మోహనరావు, మండలంలోని వృద్ధులు పాల్గొన్నారు.

దళితులకు త్వరితగతిన ఇళ్ల స్థలాలు

భోగాపురం : మండలంలోని చెరుకుపల్లిలో తరతరాలుగా జీవిస్తున్న దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరుచేయాలని రమాబాయి యువజన సంఘం ఆధ్వర్యాన మంగళవారం తహశీల్దార్ శ్రీకాంత్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982లో ఇచ్చిన 120 కాలనీ గృహాల్లో నివాసముంటున్నారని అవి పూర్తిగా శిథిలావస్థకు చేరాయన్నారు. గతంలో అనేకమార్లు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నామన్నారు. ఎస్‌సి కాలనీని ఆనుకుని సర్వే నెంబర్ 1లో ఒకటి, కొండపోరంబోకు 56 ఎకరాలు ఉందని, దానిని పరిశీలించి ఎస్‌సి, బిసిలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే గృహాలు మంజూరుచేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాయరాజు, త్రినాద్, శ్రీను, ప్రకాష్, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భైరిపురంలో వైద్య శిబిరం

మెరకముడిదాం : మండలంలోని భైరిపురంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. రోగులను గర్భాం పిహెచ్‌సి వైద్యాధికారి సంధ్యారాణి పరీక్షించారు. శిబిరానికి 56 మంది రాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, ఎంపిహెచ్ఒ సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ప్రయోజనం

ప్రజాశక్తి-మెరకముడిదాం

విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని తద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయని బుదరాయవలస ఎస్ఐ పి.నారాయణరావు తెలిపారు. మండలంలోని గొట్లపల్లి, నరసయ్యపేటలో ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివితే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల పిఒలు కృష్ణమూర్తి, విశ్వేశ్వరరావు, అధ్యాపకులు ఎం.చందరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఐ నారాయణరావు

రాష్ట్ర స్థాయి అవార్డుకు విక్టోరియారాణి ఎంపిక

ప్రజాశక్తి-నెల్లిమర్ల

సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డుకు కొండవెలగాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విక్టోరియారాణి ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు స్థానిక విలేకరులతో మాట్లాడారు. సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డుకు విక్టోరియారాణి ఎంపికైనట్లు చెప్పారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో బోధనలు చేయడం వంటి అంశాలపై కృషి చేసినందుకు అవార్డుకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 3న విశాఖపట్నంలో జరగనున్న ఉత్సవాల్లో మానవ వనరుల శాఖా మంత్రి చేతుల మీదుగా విక్టోరియారాణి ఈ అవార్డును అందుకుంటారన్నారు. అవార్డుకు ఎంపికవడంపై జెడ్‌పిటిసి సభ్యులు జి.సన్యాసినాయుడు, సర్పంచి జి.బంగారమ్మ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా విక్టోరియారాణికి అభినందనలు తెలియజేశారు.

7న విద్యార్థులకు ప్రతిభా పోటీలు

ప్రజాశక్తి-చీపురుపల్లి

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 7న విద్యార్థులకు ప్రతిభా పోటీలను నిర్వహించనున్నట్లు ఆశయ యూత్ అధ్యక్షులు రెడ్డి రమణ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈనెల స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆ రోజు స్థానిక శ్రీహరి డిగ్రీ కళాశాల ఆవరణలో ఉదయం 9 గంటలకు ఈ పోటీలను నిర్వహిస్తామన్నారు. 8,9,10వ తరగతి విద్యార్థులను జూనియర్ విభాగంగాను, ఇంటర్- డిగ్రీ విద్యార్థులు సీనియర్ విభాగాలుగా ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో వివేకానందుని జీవిత చరిత్ర, వివేకానందుని జీవితంలో జరిగిన సంఘటనల చిత్రాలను చిత్రలేఖనం ద్వారా వేయాల్సి ఉంటుందన్నారు. ఫోన్ నెంబర్ 9440937200ను సంప్రదించాలని రమణ కోరారు.

ప్రాథమిక స్థాయి నుండే పునాదులు

ప్రజాశక్తి-చీపురుపల్లి

ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేయాలని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని తెలిపారు. మంగళవారం జెడ్‌పిటిసి సభ్యులు మీసాల వరహాలనాయుడు, రౌతు కామునాయుడుతో కలసి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మాణం జరిగిన అదనపు తరగతి భవనాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మృణాళిని మాట్లాడుతూ జిల్లాలో అతి పెద్ద స్కూలు అయిన చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఆర్ఎంఎస్ఏ-3 నుండి రూ.41.35 లక్షల నిధులను తీసుకొచ్చామన్నారు. తద్వారా ఆరు అదనపు తరగతి గదులను నిర్మాణం చేసి ప్రారంభిస్తామన్నారు. అప్పుడు విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్డాది అప్పారావు, ఎంఏసి డైరెక్టర్ పతివాడ శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ తుమ్మల గణేష్‌కుమార్, డిఇ సత్యనారాయణ, ఎఇ కె.గౌతం, పాఠశాల కమిటీ ఛైర్మన్ పట్నాల ఈశ్వరరావు, పతివాడ ఆదిబాబు పాల్గొన్నారు.

'వేదా' వ్యర్థాల పరిశీలన



వ్యర్థ జలాలను పరిశీలిస్తున్న పొల్యూషన్ బోర్డు ఇఇ

ప్రజాశక్తి-పూసపాటిరేగ

మండల లోని నడిపల్లిలో గల వేధా బయోప్యూయల్ పరిశ్రమ నుండి పంట పొలాల్లోకి వ్యర్థ జలాలు వదిలేస్తున్నారని గ్రామస్తులు లంకలపల్లి వెంకటరావు ఫిర్యాదు మేరకు మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఇఇ టి.సుదర్శనం పరిశీలించారు. పరిశ్రమ సమీపంలో ఉన్న పంట పొలాల్లోకి వచ్చిన వ్యర్థ జలాలను ఆయన పరిశీలించారు. వ్యర్థ జలాల శాంపిల్స్‌ను రెండు క్యాన్లలోకి తీసుకున్నారు. శాంపిల్స్‌ను లేబ్‌కు పంపించి వ్యర్థ జలాలు రిపోర్ట్ వచ్చిన తరువాత చర్యలు చేపడతామన్నారు. వ్యర్థ జలాలను రాత్రిపూట తమ జిరాయితీ భూముల్లోకి వదిలేస్తున్నారంటూ ఉప సర్పంచి లంకలపల్లి శ్రీనువాసరావు ఆరోపించారు. పంట పొలాలను నాశనం చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై పూసపాటిరేగ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు ఎఇ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న రామారావు

నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు

ఎస్‌పిఎంసి సభ్యులు రామారావు

ప్రజాశక్తి - సాలూరు

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు చేపడుతున్నామని ఆ కమిటీ జిల్లా మోనటరింగ్ సభ్యుడు ఎన్.రామారావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని మామిడిపల్లి, కురుకూటి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ అమలవుతున్న మెనూ, మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కురుకూటి హెచ్‌ఎం గురుమూర్తి పాఠశాల సమస్యల్ని ఆయనకు వివరించారు. విద్యార్థినులతో మాట్లాడి విద్యా బోధన తీరును అడిగారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంపునకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సేవాభావం పెరగాలి

ప్రజాశక్తి - సీతానగరం

విద్యార్థుల్లో సేవాభావం పెరగాలని మాజీఎంపిపి బి.రామలక్ష్మి అన్నారు. మండలంలోని గాదెలవలస, జానుమల్లువలసల్లో మంగళవారం బొబ్బిలి ఇందిరాగాంధీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవను అలవర్చుకోవాలన్నారు. గ్రామాల పరిశుభ్రత పెంపు, అంటువ్యాధులు రాకుండా అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బి.అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు వారంపాటు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ చుక్క సింహాచలం, కళాశాల కరస్పాండెంట్ కె.సత్యనారాయణ, సిఆర్‌పి దామోదరనాయుడు పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో ప్రతిభ

ప్రజాశక్తి - తెర్లాం

విజయనగరంలో గత నెల 30న నిర్వహించిన జిల్లా స్థాయిలో యువజనోత్సవాల్లో స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్, డైట్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పెయింటింగ్‌లో ఎస్.లక్ష్మణరావు, రంగోళిలో ఎస్.భవాని, సోలో సాంగ్‌లో బి.గౌతమి, పోస్టర్ పెయింటింగ్‌లో పి.ప్రవీణ్‌కుమార్, మోనో యాక్షన్‌లో బి.లక్ష్మణరావు ప్రథమ స్థానం సాధించగా, వ్యాసరచన పోటీల్లో బి.సాయి, మోనో యాక్షన్‌లో పి.నారాయణ్నాయుడు, ఎల్విసెన్‌లో యు.సాయిశంకర్ తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపళ్లు జి.రామకృష్ణనాయుడు, ఒఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఒ రామారావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాళ్లు

పేదలందరికీ ప్రభుత్వ పథకాలు

రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

ప్రజాశక్తి - బొబ్బిలి



సభలో మాట్లాడుతున్న మంత్రి రంగారావు

ప్రభుత్వ పథకాలు ప్రతీ పేద వాడికి అందడమే లక్ష్యమని రాష్ట్ర భూగర్భ గనుల శాఖా మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రంగా రావు అన్నారు. మండలంలోని ఎ.వెలగవలస, సిహెచ్ బొడ్డవలసల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమిల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు అందజేస్తామన్నారు. ఐదో తరగతి నుంచే ఉపకార వేతనాలు అందిస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. చంద్రన్న బీమా కూడా ఎంతో ఉపయోగమన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని జగన్‌నుద్దేశించి అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ బి.సుదర్శనదొర, ఎంపిపి సిహెచ్ నీరజ, ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్, టిడిపి మండల నాయకులు ఎ.భాస్కరరావు, సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై చైర్‌పర్సన్ ఆగ్రహం

ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల మంజూరుపై మున్సిపల్ చైర్‌పర్సన్ టి.అచ్యుతవల్లి ఎఎస్‌డబ్ల్యూఒపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని 13, 14, 15 వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 13వ వార్డులో ఎస్సీ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని, ఎంతమందికి స్కాలర్‌షిప్‌లు ఇచ్చారని ప్రశ్నించారు. తాను వేరే విభాగం బాధ్యున్నని చెప్పడంతో ఆ శాఖ వివరాలు అడిగారు. దీనికి ఆమె సమాధానం చెప్పలేకపోవడంతో మండిపడ్డారు. అనంతరం చైర్‌పర్సన్ జన్మభూమి, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గణపతిరావు, కమిషనర్ హెచ్. శంకరరావు, కౌన్సిలర్ జి.అంకులు, ఐసిడిఎస్ పిఒ సుశీల, విద్యుత్ ఎఇ చక్రవర్తి, పాల్గొన్నారు.

వినతులు వెల్లువ

సీతానగరం : మండలంలోని సుమిత్రాపురం, పెదంకలాం, పాపమ్మవలస, నిడగల్లుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి జి.రామచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని ఫిర్యాదు చేశారు. బయోమెట్రిక్ పడక పింఛన్లు నిలిపేస్తున్నారని నిడగల్లులో వృద్ధులు వివరించారు. పాపమ్మవలసలో ఉపాధి బిల్లులు రావడం లేదని ప్రత్యేకాధికారి దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆర్. మురళి, జి. మంగమ్మ, బిఎఎస్ నాయుడు, ఎన్. సుశీల, ఎంపిడిఒ ఎస్.పార్వతీశం, తహశీల్దార్ కె.అప్పల రాజు, టిడిపి నాయకులు టివిఎ నాయుడు, కె.కిశోర్, ఎ.తిరుపతి రావు, ఎన్.ప్రసాద్ పాత్రుడు పాల్గొన్నారు.



పాచిపెంటలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పింఛన్లకు దరఖాస్తులు వెల్లువ

పాచిపెంట : మండలంలోని పి.కోనవలస, కర్రివలస, పణుకువలస సభల్లో పింఛన్లకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. తన కుమారునికి ఐదేళ్లుగా రేషన్‌కార్డు రావడంలేదని, దీనికి సాంకేతిక లోపమని చెబుతున్నారని, ఇలాగైతే ప్రజలకు తామేమి సమాధానం చెప్పగలమని పి.కోనవలస సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పైలెట్ ప్రాజెక్టు ద్వారా శుద్ధ జలం సక్రమంగా రావడం లేదని స్థానికులు తెలిపారు. కర్రివలసలో అర్హులకు కాకుండా జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పినవారికే పింఛన్లు ఇస్తున్నారని వైసిపి నాయకులు డి.కొండలరావు ఫిర్యాదు చేశారు. పణుకువలసలో ఐసిడిఎస్ ఆధ్వర్యాన సిడిపిఒ ఉమాభారతి గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, తహశీల్దార్ ఎంవికెఎస్ రవికుమార్, ఎంపిడిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అందరికీ పథకాలు అందాలి

సాలూరురూరల్ : ప్రభుత్వ పథకాలను పేదలకు అందాలని ఎంపిపి బి.ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని పోరన్నవలస, పురోహితునివలసల్లో నిర్వహించిన సభల్లో ఆమె మాట్లాడారు. కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు కావాల్సినవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం వడ్డీలేని రుణాల ప్రొసిడింగ్ కాపీలను, పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎస్.లక్ష్మణనాయుడు పాల్గొన్నారు. పోరన్నవలసలో ఎంపిడిఒ శివరామప్పు, ఎపిఒ లక్ష్మీపతిరాజు, ఎఎంసి వైస్‌చైర్మన్ సిహెచ్.త్రినాధరావు, పురోహితునివలసలో తహశీల్దార్ పి.జనార్ధన రావు, డిటి కృష్ణరాజు, ఇఒపిఆర్‌డి సల్మాన్ రాజు, ఎఒ వెంకటయ్య, ఐసిడిఎస్ పిఒ కామాక్షి పాల్గొన్నారు.

గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం

తెర్లాం : మండలంలోని నాలుగు గ్రామాల్లో ప్రత్యేకాధికారి పెద్దిరాజు ఆధ్వర్యాన సభలు నిర్వహించారు. ఎంపిడిఒ భానుమూర్తి సుందరాడ, ఉద్దవోలుల్లో తహశీల్దార్ రామస్వామి, ఎన్.బూర్జవలస, విజయరాంపురాల్లో పాల్గొన్నారు. తాగునీరు, సిమెంట్ రోడ్లు, శ్మశానాల్లో సౌకర్యాలు విద్యుత్, పింఛన్లు, ఇళ్ల బిల్లులు, రేషన్ కార్డులు తదితర అంశాలను ఆయా గ్రామస్తులు వారికి వివరించారు. కార్యక్రమంలో ఎపిఎం చిన్నా రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో సభలు

రామభద్రపురం : మండలంలోని ఇట్లా మామిడిపల్లి, సోంపురం, బూశాయవలస, ముచ్చర్ల వలసల్లో సభలు నిర్వహించారు. ఉపాధిహామీ బిల్లులు చెల్లించలేదని, మరుగుదొడ్డు బిల్లులు నెల రోజులైనా అందలేదని, రుణమాఫీ మొత్తాలు అందలేదని ఆయా గ్రామాల్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.రత్నకుమార్, ఎఒ అనూరాధ పండా, టిడిపి నాయకులు ఎం.తిరుపతిరావు, ఎ.భాస్కరరావు, అధికారులు పాల్గొన్నారు.

'సమస్యలు తెలుసుకునేందుకే సభలు'

సాలూరు : ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకే జన్మభూమి సభలు నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ జి.విజయకుమారి అన్నారు. పట్టణంలోని 1, 2, 3 వార్డుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హులకు పింఛన్లు, ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరవుతాయన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎంఎం నాయుడు, టిపిఒ అమర్‌నాథ్, డిఇ సుధాకర్, కౌన్సిలర్లు ఎస్.నాగరత్నం, పి.సత్యవతి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎస్ఐ

దత్తివలసలో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - సాలూరురూరల్

మండలంలోని దత్తివలసలో ఒంటి సింహాచలం స్మారక వాలీబాల్ టోర్నీని వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించారు. ఇందులో 30 జట్లు పాల్గొనగా తాడిలోవ, తాడంగివలస జట్లు విన్నర్, రన్నర్‌గా నిలిచాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పి.రాజన్నదొర, రూరల్ ఎస్ఐ గణేష్ వచ్చి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - బొబ్బిలిటౌన్

స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో యోగా తరగతులను మున్సిపల్ చైర్‌పర్సన్ టి.అచ్యుతవల్లి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అఖిల భారతీయ విద్యాకేంద్రం రాష్ట్ర కార్యదర్శి క్రాంతి హనుమంతరావు మాట్లాడుతూ సాయంత్రం నాలుగున్నరకు ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పి.స్వామినాయుడు, టి.రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పథకాల అమలుపై అవగాహన : నోడల్ అధికారి

ప్రజాశక్తి - సీతానగరం

ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని నియోజకవర్గ నోడల్ అధికారి కె.సాంబశివరావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జన్మభూమి సభల తీరును తెలుసుకునేందుకు అధికారులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభల్లో ముందుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. పండగ వాతావరణంలో కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. తొలిరోజు స్పందన బాగుందన్నారు. సమావేశంలో ఆర్‌డిఒ బి.సుదర్శనదొర, ప్రత్యేకాధికారి జి.రామచంద్రరావు, ఎంపిడిఒ ఎస్.పార్వతీశం, తహశీల్దార్ కె.అప్పలరాజు, ఎఒ ఎంయు నాయుడు, ఇఒపిఆర్‌డి ఎన్.పార్థశారధి పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న నోడల్ అధికారి సాంబశివరావు

వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రామభద్రపురం

వికలాంగ పిల్లలకు మండలంలోని కొట్టక్కిలో దళితవీధి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి.రత్నాకరరావు రూ.ఐదు వేల విలువైన దుప్పట్లను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా వారికి సహాయం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టిలు కె.ఈశ్వరరావు, అచ్యుతరావు పాల్గొన్నారు.


సమస్యలపై నిలదీస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

ఎమ్మెల్సీ జగదీష్, ఎమ్మెల్యే చిరంజీవులు
ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీసిన సిపిఎం, వైసిపి నాయకులు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

ప్రజాసమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమమని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి –మాఊరు కార్యక్రమం పట్టణంలోని 1, 2, 3, 28 వార్డుల్లో మంగళవారం ప్రారంభమయ్యాయి. ముందుగా జన్మభూమి కార్యక్రమం ప్రతిజ్ఞ చేపట్టారు. అనంతరం మాట్లాడుతున్న సమయంలో మూడో వార్డులో సిపిఎం నాయకులు గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు, ఎస్.ఉమా మహేశ్వరరావు, బి.సూరిబాబు అధికారులను నిలదీశారు. గతంలో దేవునిబందను వేలది రూపాయలు వెచ్చించి చదునుచేశామని, 311 మందికి పట్టాలు కూడా ఇస్తామని అప్పటి తహశీల్దార్ హామీ ఇచ్చారని, ఇంత వరకు అదినెరవేరలేదని నిలదీశారు. ఇప్పుడు ఆ స్థలాన్ని కొంతమంది ఆక్రమించి విక్రయాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని విఆర్ఒను నిలదీశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలిపి పరిష్కారానికి కృషి చేస్తానని విఆర్ఓ వివరణ ఇచ్చారు. అనంతరం పలు సమస్యలపై మూడో వార్డు ప్రజలు ప్రజాప్రతినిధులకు తెలిపారు. అలాగే 2వ వార్డు పరిధిలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని పట్టణ పౌరసంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.ఉమామహేశ్వరరావు అధికారులను నిలదీశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ ఆధ్వర్యాన ఆ పార్టీ కౌన్సిల్ సభ్యులు రణబేరి బంగారునాయుడు, మంత్రి రవికుమార్, ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా ఎన్ని జన్మభూమి కార్యక్రమాలు చేపడతారని నిలదీశారు. వార్డుల్లో సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కారం శూన్యమని, ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రజలను మోసగించడం తగదని నిలదీయడంతో కొంతసేపు వైకాపా నాయకులకు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు తారాస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్సీ జగదీష్ మాట్లాడుతూ మీకేదైనా సమస్యుంటే దాన్ని లిఖితపూర్వకంగా తమకు తెలియజేయాలి తప్ప కార్యక్రమానికి ఆటంకం కలిగించొద్దని చెప్పి పోలీసులను పిలిపించి వీరిని బయటకు పంపమని ఆదేశించారు. పోలీసులు జోక్యం చేసుకొని అక్కడ నుంచి వైసిపి నాయకులను బయటకు పంపివేశారు. అనంతరం అక్కడ నుంచి 2, 3, 28వ వార్డులో జరిగిన సభల వద్దకు వెళ్లి అక్కడి సమస్యలపై నిలదీసారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డి.శ్రీదేవి, ఆయా వార్డు కౌన్సిలర్లు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కోల వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కురుపాం : మండలంలో మొదటి రోజే అధికారులకు నిలదీతలు ఎదురయ్యాయి. గత జన్మభూమిలో ఇచ్చిన హామీ ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోవడంలేదని కొత్తగా ఇంకా చెప్పేదేమేముందని ప్రజలు నిలదీశారు. స్థానిక తహశీల్దార్ ఎం.సూర్యకళ ఆధ్వర్యాన మండలంలోని జరడలో జన్మభూమి గ్రామసభలో సర్పంచ్ సంపన్న, మాజీ సర్పంచి ఎస్.కృష్ణారావు ఆధ్వర్యాన గ్రామస్తులు సమస్యలపై నిలదీశారు. కోటి రూపాయలతో నిర్మించిన భవన నిర్మించిన గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను అర్ధాంతంగా మూసివేయడంతో 130మంది పిల్లలు వీధినపడ్డారని ఆగ్రహించారు. వీటిపై గతంలో ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. 24 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నా ఏ ఒక్కదానికి బిల్లు రాలేదని లబ్ధిదారులు నిలదీశారు. వీటికి స్పందించిన తహశీల్దార్ సమస్యలను ఐటిడిఎ పిఒ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు సమస్య వివరిస్తున్న సర్పంచ్

నోట్ల కొరతతో ఇబ్బందులు

గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలోని పలు బ్యాంకుల్లో నగదు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో ఎస్‌బిఐ, ఆంధ్రాబ్యాంక్, ఎపిజివిబి శాఖలున్నాయి. ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంక్, నెంబర్-1 బ్యాంకు ఎటిఎంలు ఉన్నాయి. బ్యాంకుల్లో గానీ, ఎటిఎంల్లో గానీ నెలరోజులుగా నగదు ఉండడం లేదు. దీంతో నోట్ల కోసం ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వినియోగదారులు తప్పనిసరి పరిస్థితుల్లో సమీపానున్న రాయగడ జిల్లా గుణుపూర్ వెళ్లి ఎటిఎంల్లో నగదు తీసుకొచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు స్పందించి ఎటిఎంల్లో తగినంత నగదు నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.


పుస్తకాన్ని అంకితం చేస్తున్న సిఐ విజయ్‌కుమార్

తల్లిదండ్రులకు మించిన దైవం లేదు : ఎక్సైజ్ సిఐ

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

తల్లిదండ్రులకు మించిన దైవంలేదని, వారి తర్వాతే అంతా అని పార్వతీపురం ఎక్సైజ్ సిఐ విజయ్‌కుమార్ అన్నారు. జట్టు వ్యవస్థాపకులు డి.పారినాయుడు రాసిన లిటరసీ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ట్రైబుల్ ఉమెన్ గ్రంథాన్ని ఆయన తల్లి దొబ్బు సన్యాసమ్మకు మంగళవారం అంకితం చేశారు. అనంతరం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ సృష్టికి మూలం తల్లిదండ్రులని, దైవస్వరూపులుగా పూజించి వారి పట్ల దయాహృదయంతో వ్యవహరించి తన బాధ్యతను యువత నెరవేర్చాలని అన్నారు. అమ్మ-నాన్న జీవనానికి నాందన్నారు. సమాజంలో మనమేమిటి, మనం చేస్తున్న పనులు, వాటి ఫలితాలు ఎప్పటికప్పుడు నెమరు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గాంధీ స్మారక నిధి జిల్లా అధ్యక్షులు రొంగలి పోతన్న, విశ్రాంత తహశీల్దార్ వెంకటస్వామి, పార్వతీపురం వాసవీ విద్యాసంస్థల చైర్మన్ మణికుమార్, తోటపల్లి హైస్కూల్ హెచ్ఎం డి.విజయ్‌కుమార్, బోటు అప్పలనర్సయ్య పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామంలోని 80మంది వృద్ధులకు చీరలు, తువ్వాల్లు, కొర్రబియ్యం, రాగిపిండిని పంపిణీ చేశారు.

చంద్రన్న కానుకలు సద్వినియోగం

ప్రజాశక్తి - కురుపాం

చంద్రన్న కానుకలను రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఎ.ఇందిరకుమారి అన్నారు. మంగళవారం మొండెంఖల్ డిఆర్ డిపోలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఆర్‌కె నాయక్, సర్పంచ్ ఇ.గౌరీశంకర్ కలిసి కానులను అందజేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సరుకులతో సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జి.భాస్కరరావు, సేల్స్ మేనేజం ఎం.మన్మధరావు ఉన్నారు.


చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపిపి

నేడు 16, 17, 19 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు

ప్రజాశక్తి-పార్వతీపురంటౌన్

పట్టణంలోని 16, 17, 19 వార్డుల్లో జన్మభూమి సభలు బుధవారం జరుగుతాయని కమిషనర్ కె.శ్రీనివాసరావు ఒకప్రకటనలో తెలిపారు. ఈ సభలకు అధికారులు సమాచారంతో రావాలన్నారు.


చంద్రన్న కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే

చంద్రన్న కానుకలతో పేదలకు ఊరట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

ధనిక, పేద తారతమ్యంలేకుండా పండగలను అందరూ సమానంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చంద్రన్నకానుక పేరిట నిత్యావసర వస్తువులను ఉచితంగా అందజేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మండలంలోని కృష్ణపల్లిలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులందరికీ అందేలా ప్రభుత్వం సాధికార మిత్రలను ఏర్పాటు చేసి ప్రతి 35కుటుంబానికి ఒక పరిశీలకుడ్ని నియమిస్తుందని వారు పారదర్శకంగా అన్ని వివరాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 అందిస్తారని, అర్హత కలిగిన ప్రతి పేదలకు పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.లక్ష్మి, నీటి సంఘాల అధ్యక్షులు బి.బలరాం, టిడిపి నాయకులు కె.ప్రసాద్ పాల్గొన్నారు.

అడుగడుగునా చట్టాల ఉల్లంఘనే

ప్రమాణాలు పాటించని సురేష్ పాఠశాల
బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ జి.హైమావతి

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

పట్టణంలో సురేష్ పాఠశాలలో ప్రామాణికాలు అనుసరించక పోవడం వల్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ జి.హైమావతి అన్నారు. మండలంలోని సురేష్ పాఠశాల ఘటనపై స్పందించిన ఆమె మంగళవారం పాఠశాలను పరిశీలించారు. కళ్ల సమస్యలు ఎదుర్కొన్న విద్యార్థులు, వారి తలిదండ్రులతో మాట్లాడి వివరాలు కనుక్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చట్టాల ఉల్లంఘన జరగడంతో వసతి గృహంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రామాణికాలు పాటించనట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. 1400 మందికి పైగా చిన్నారులు ఉన్న పాఠశాలలో ఉండగా, వారికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాల్లేనట్టు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అలాగే బాలురు, బాలికలకు సంబంధించిన వసతిగృహ భవనాలు అతిచేరువలో ఉన్నాయని, అంతేకాక మరుగుదొడ్లు కేవలం 8 మాత్రమే ఉన్నాయని అన్నారు. వీటి నిర్వహణ కూడా సక్రమంగా ఉండకపోవడం గమనించామని, అయితే వీటిన్నంటిని పర్యవేక్షించాల్సి విద్య, సంక్షేమశాఖకు చెందిన అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకొని పాఠశాల యాజమాన్యంపై చర్యలకు సిఫార్సు చేస్తామని తెలిపారు.


తరగతి గదులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ హైమావతి

అనర్హులకే ప్రభుత్వ పథకాలు

వైసిపి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

స్థానిక మున్సిపాల్టీలో పచ్చచొక్కా వేసుకున్న కార్యకర్తలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, నిజమైన పేదలకు అందడంలేదని పట్టణ వైసిపి అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ ఆరోపించారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నేడు పట్టణంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రజాసమస్యలపై అడిగేందుకు ప్రతిపక్ష హోదాలో వెళ్తే తమను పోలీసులతో బయటకు పంపించడం చూస్తే టిడిపి నాయకులకు ప్రజలపై ఎంత విశ్వాసం ఉందో అర్థమవుతుందన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో ఎన్‌టిఆర్ గృహపథకాల ద్వారా మంజూరైన లబ్ధిదారుల నుంచి ఆపార్టీ జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు వేలది రూపాయలు వసూలు చేసి ముడుపులు చెల్లించిన వారికే పథకాలు వర్తింప చేశారని నిరుపేదలకు ఈ పథకం వర్తింపచేయలేదని అన్నారు. బిసి, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను ఆ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేశారని విమర్శించారు. ఈ విషయాలపై అడిగేందుకు వెళ్లిన తమకు మైకుఇవ్వకుండా అక్కడే ఉన్న వాళ్ల కార్యకర్తలతో దుర్భాష లాడించడం తగదన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు కళ్లతెరిచి ప్రజాసంక్షేమ పథకాలు అసలైన పేదప్రజలకు అందేలా చూడాలని, లేనియెడల రానున్న రోజుల్లో వీరు చేస్తున్న అవినీతిపై పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశం వైసిపి కౌన్సిల్ సభ్యులు మంత్రి రవికుమార్, గొల్లు వెంకటరావు, పట్టణ యువజన నాయకులు ఆర్.బంగారు నాయుడు, మండల నాయకులు చుక్క లక్ష్మునాయుడు, నాగేశ్వరరావు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



చాసో వర్ధంతి సభలో మాట్లాడుతున్న చాగంటి తులసి

చాసో కథలు నిత్యనూతనం

ప్రజాశక్తి-విజయనగరం కోట

చాసో (చాగంటి సోమయాజులు) రచనలు, కథలు నిత్య నూతనంగా వెలుగొందుతాయని పలువురు రచయితలు కొనియాడారు. సాహితీస్రవంతి ఆధ్వర్యాన చాసో వర్ధంతి సభ మంగళవారం సాయంత్రం గురజాడ స్వగృహంలో జరిగింది. సాహితీస్రవంతి కన్వీనర్ చీకటి దివాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చాసో ట్రస్టు నిర్వాహకులు చాగంటి తులసి మాట్లాడుతూ చాసో కథలు ఎప్పటికీ ప్రాధాన్యతను సంతరించుకుంటాయని అన్నారు. చాసో కథలు రాసి 50 ఏళ్లయినా కథల ప్రాధాన్యత తగ్గలేదన్నారు. సమాజంలో అట్టడుగువర్గాల వాస్తవ జీవితాలను కథల్లో ప్రతిష్టించారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగనంత కాలం ఈకథలు శాశ్వతత్వాన్ని సంతరించు కుంటాయన్నారు. కథా రచయిత మంజుశ్రీ మాట్లాడుతూ కథ అంటే నాలుగు అక్షరాలు కాగితంపై రాయడం కాదని, కథలోకి పాఠకుడ్ని తీసుకుపోవాలని అన్నారు. చీకటి దివాకర్ మాట్లాడుతూ తక్కువ పదాలతో కథను రాయడం చాసో గొప్పతనమని అన్నారు. సాహితీస్రవంతి జిల్లా కార్యదర్శి పాయల మురళీకృష్ణ మాట్లాడుతూ చాసో రాసిన ' ఎంపూ' కథలో రచన గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో సంగీత విద్యాంసులు ద్వారం దుర్గాప్రసాద్, సిహెచ్ శ్యామల, బాలకృష్ణ, మానాపురం రాజాచంద్రశేఖర్, గాంధీ, చీకటి చంద్రికారాణి, ఎన్కె బాబు, సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'కి నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి-విజయనగరం

జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలకు నియోజకవర్గాల వారీ నోడల్ అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కురుపాం, పార్వతీపురం నియోజకవర్గాలకు నైపుణ్యాభివృద్ధి సంస్థ సిఇఒ, ఎమ్‌డి కె.సాంబశివరావును, సాలూరు, బొబ్బిలి నియోజకవర్గాలకు నేషనల్ గ్రీన్‌కార్ప్స్ సంచాలకులు బివిఐ కృష్ణమూర్తిని, చీపురుపల్లి, గజపతినగరం నియోజకవర్గాలకు మేకలు, గొర్రెలు అభివృద్ధి సంస్థ ఎమ్‌డి శ్రీనివాసరావును, నెల్లిమర్ల, విజయనగరం నియోజక వర్గాలకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కార్పొరేషన్ లిమిటెడ్ ఎమ్‌డి ఎం.వెంకటేశ్వర్లు, ఎస్.కోట నియోజకవర్గానికి పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు విఎస్ భార్గవను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జన్మభూమి కార్యక్రమం ఆయా నియోజకవర్గాల్లో సాఫీగా జరిగే విధంగా నోడల్ అధికారులు బాధ్యత వహించాలని ప్రభుత్వం సూచించింది. ప్రతిరోజూ వారికి కేటాయించిన నియోజకవర్గంలో గల గ్రామసభ, వార్డు సభలను సందర్శించాలని, సభలు పూర్తయిన వెంటనే నిర్దేశిత ప్రొఫార్మాలో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలను సచివాలయంలో ఏర్పాటు చేసిన రియల్‌టైమ్ గవర్నెన్స్ కంట్రోల్ రూమ్ ప్రాజెక్టు మేనేజర్ దృష్టికి తీసుకురావాలని, మార్గదర్శకాలలో వివరణను ప్రణాళికాశాఖ ప్రత్యేక కార్యదర్శి పివి చలపతిరావును నుంచి పొందాలని ఉత్తర్వుల్లో పొల్గొన్నారు.

21, 22 తేదీల్లో క్రీడా పాఠశాలకు విద్యార్థులు ఎంపిక

విజయనగరం టౌన్ : యానాంలోని క్రీడా పాఠశాల్లో క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు బాలుర ఎంపికలు చేపట్టనున్నారని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి భగవాన్‌దాసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ క్రీడల్లో శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు చదువు, హాస్టల్ సౌకర్యం ఉంటుందన్నారు. 12ఏళ్ల పైబడి 18 ఏళ్ల లోపు వారు మాత్రమే అర్హులన్నారు. 12 ఏళ్ల వారు 165 సెం.మీ., 14 ఏళ్ల వారు 175సెం.మీ, 16 నుంచి 18సంవత్సరాలు ఉన్న వారు 182 సెంటిమీటర్లు ఎత్తు ఉండాలన్నారు. ఆసక్తి గలవారు 21,22 తేదీల్లో యానాంలోని వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం జిఎంసి బాలయోగి స్పోర్ట్సు కాంప్లెక్సులో జరుగుతాయన్నారు. వివరాలకు జి. లింగేశ్వరరావు వాలీబాల్ కోచ్ 9490187723 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నోబుల్ స్కూల్ యాజమాన్యం దాష్టీకం

ఫీజు చెల్లించలేదని హాస్టల్ విద్యార్థులను బయటకు నెట్టేసిన వైనం

పోలీసులను ఆశ్రయించిన విద్యార్థులు, తల్లిదండ్రులు

ప్రజాశక్తి - బొబ్బిలి టౌన్

విద్యార్థుల పట్ల నోబుల్ స్కూల్ యాజమాన్యం దాష్టీకం ప్రదర్శించింది. నాణ్యమైన విద్యనంది స్తామని తల్లిదండ్రులను ఒప్పించి తమ పాఠశాలలో చేర్పించుకున్న యాజమాన్యం ఫీజులు చెల్లించలేదనే నెపంతో హాస్టల్ విద్యార్థులను బయటకు నెట్టేసింది. దీంతో చేసేదేమి లేక విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ స్కూల్ గేటు బయటే ఉన్నారు. చీకటి పడుతుండటంతో భయపడి విద్యార్థులు తల్లిదండ్రులకు ఫోన్‌లో సమాచారమివ్వడంతో వారంతా వచ్చి తమ వెంట పిల్లలను తీసుకు వెళ్లారు.

పాఠశాల హాస్టల్‌లో ఉంటూ చదువుతున్న తెర్లాం మండలం ఆమిటికి చెందిన ఇద్దరు అక్కా చెల్లెళ్లతో పాటు మరో విద్యార్థిని ఫీజు కట్టలేదని నోబుల్ స్కూలు యాజమాన్యం మంగళవారం బయటకు పంపేసింది. దీంతో వీరు స్కూల్ సమీపంలో రైల్వే జంక్షన్‌లో ఉన్న



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థినుల తల్లి అరుణకుమారి

కరూర్ వైశ్యా బ్యాంకు ఎటిఎం సెక్యూరిటీ గార్డు సెల్‌తో తల్లి తెల్లి అరుణకుమారికి చెప్పడంతో హుటాహుటిన వచ్చి తమ పిల్లలను తీసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. యాజమాన్యంపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు తీసుకోకుండా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి రాజీ ప్రయత్నం చేస్తున్నారు.

రెండోసారి పంపేశారు...

ఫీజు చెల్లించలేదనే కారణంగా స్కూల్, హాస్టల్ నుంచి తమను రెండుసార్లు పంపేశారని విద్యార్థులు టి.భావన, భార్గవి, ఎ.చంద్రకిరణ్ విలేకరుల ముందు వాపోయారు. తల్లిదండ్రులు వచ్చిన వరకు స్కూల్లో ఉంచాలని. లేదంటే తమ తల్లిదండ్రులకు సమాచారమిచ్చేందుకు ఫోన్ ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరినప్పటికీ వినకుండా బయటకు నెట్టేశారని విద్యార్థులు వాపోయారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఫీజులు చెల్లించలేదని విద్యార్థులను బయటకు పంపేసిన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎ.సురేష్ డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని తెలిపారు.

ఎఎస్‌పి బర్దర్ సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్‌పిగా పనిచేసి విశాఖపట్నం జిల్లా పాడేరు సబ్ డివిజన్‌కు ఎఎస్‌పిగా బదిలీ అయిన అమిత్‌బర్దర్‌ను సోమవారం ఎస్‌పి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌వివేక్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం ఎఎస్‌పిగా తక్కువ కాలం పనిచేసినప్పటికీ తనకంటూ ప్రత్యేక ముద్రను అమిత్‌బర్దర్ సంపాదించుకున్నారని అన్నారు. పాడేరు ఎఎస్‌పిగా మరింత సమర్థవంతంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీ, ఉద్యోగ విరమణ సాధరణమైనప్పటికీ పనిచేసే ప్రతి చోటా విధి నిర్వహణలో ఎదురవ్వబోయే ఛాలెంజ్‌ను స్వీకరించి, లక్ష్యాలను సాధించే దిశగా వ్యక్తిత్వంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఎస్‌పి జి.పాలరాజు మాట్లాడుతూ అమిత్‌బర్దర్ చాలా సమర్థవంతంగా పనిచేశారన్నారు. చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన సమయంలో కూడా ఒక మానవతావాదిగా ఆలోచించి, చట్టాన్ని ఎంతవరకు ఉపయోగించాలో అంతవరకు మాత్రమే ఉపయోగించేవారని అన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యాన గిరిజన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులో, క్రీడా పోటీలు నిర్వహించి పోలీసులకు, ప్రజలకు మధ్య మంచి సంబంధాలు నెలకొల్పారని అన్నారు. సుమారు పదేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతున్న హత్య కేసులో ముద్దాయిని బర్దర్ కృషితో అరెస్టు చేయగలిగామని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం లోనూ అమిత్ బర్దర్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చారన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి పాడేరులో మంచి



ఎఎస్‌పిని అభినందిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

పేరు సంపాదించుకోవాలన్నారు. ఐటిడిఎ పిఒ లక్ష్మీశా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పోలీసుశాఖ ఆధ్వర్యాన మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. అనంతరం అమిత్‌బర్దర్‌ను కలెక్టర్, ఎస్‌పి, ఇతర పోలీసు అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్‌పి అట్టాడ వెంకటరమణ, పార్వతీపురం ఎఎస్‌పి దీపికా పాటిల్, పలువురు డిఎస్‌పిలు, సిఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

ఎన్ఎంసి బిల్లుకు వ్యతిరేకంగా

ఆసుపత్రుల్లో ఓపిలు బంద్

అప్రజాస్వామిక చర్యను వెనక్కి తీసుకోవాలి

ఐఎంఎ జిల్లా అధ్యక్షులు మృత్యుంజయరావు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఎన్ఎంసి (నేషనల్ మెడికల్ కౌన్సిల్) బిల్లును వ్యతిరేకిస్తూ విజయనగరం పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రి యాజమాన్యాలు ఓపి విభాగాన్ని మంగళవారం బంద్ చేశాయి. ఈ సందర్భంగా స్థానిక ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐఎంఎ నూతన అధ్యక్షులు డాక్టర్ మృత్యుంజయరావు, డాక్టర్ విఎస్ ప్రసాద్, డాక్టర్ జెసి నాయుడు మాట్లాడుతూ ఎన్ఎంసి బిల్లు అప్రజాస్వామికం, ప్రజా వ్యతిరేకమని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల నుంచి ఎన్నుకోబడిన ఎంసిఐని రద్దుచేసి, ఐఎఎస్‌లతో ఎన్ఎంసి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పార్లమెంటులో బిల్లుపెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఆయుష్, హోమియోపతి పూర్తిచేసిన వారికి బ్రిడ్జికోర్సుతో ఎంబిబిఎస్ ప్రాక్టీస్‌కు అవకాశం కల్పించడం సరికాదన్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే ప్రయివేటు కళాశాలపై పర్యవేక్షణాధికారం పూర్తిగా ఎత్తివేసినట్లేనన్నారు. ఇప్పటికే కళాశాల యాజమాన్యాలు పెంచిన ఫీజుల వల్ల



అభివాదం చేస్తున్న ఐఎంఎ నాయకులు

సామాన్యులు వైద్య వృత్తిలోకి రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఐదు రాష్ట్రాలకు మాత్రమే ఎన్ఎంసిలో ప్రాతినిధ్యం కల్పిస్తే మిగిలిన రాష్ట్రాల్లోని సమస్యలు చర్చకు వచ్చే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తమ నిరసనను ప్రభుత్వం అర్థం చేసుకోలేక పోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో డాక్టర్లు కుమారస్వామి, శివరాం, వెంకటేశ్వరరావు, డాక్టర్ త్రినాథ్ పాల్గొన్నారు.

వైద్యుల పోరాటానికి మెడికల్ రిప్స్ యూనియన్ సంఘీభావం

విజయనగరం టౌన్ : కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను, జాతీయ మెడికల్ కౌన్సిల్‌గా మార్చే ఆలోచనకు వ్యతిరేకంగా వైద్యులు చేపట్టిన పోరాటానికి ఎపి మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ మద్దతు ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి యుఎస్ రవికుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డిఎల్ఎన్‌మూర్తి, ఎంబిఐవిఎస్ శర్మలు తెలిపారు. మంగళవారం వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులు మంచు కుమారస్వామి వద్దకు వెళ్లి మద్దతును తెలిపారు. కేంద్రం తీసుకొస్తున్న ఈ విధానం వలన వైద్యరంగం నిర్వీర్యం అయిపోతుందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ వైద్యులు చేసే పోరాటంలోమెడికల్ రిప్‌లంతా పాల్గొంటారని మద్దతు తెలిపిన వారిలోరిప్స్ యూనియన్ నాయకులు ఎంపి శేషగిరి, వైకుంఠం, సుధీర్, శ్రీరామ్, రాజశేఖర్, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.